



# సాయి సూర్య

తెలుగు దిన పత్రిక

www.saisuryaa.com T/TG/2024/1225/9690/1229



రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక

మీలో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
99493 60937,
9100900931



ప్రచురణ: హైదరాబాద్, సంపుటి : 01 సంచిక : 28 ఎడిటర్ : పాలగోని రాజేష్ శుక్రవారం 21 -02-2025 పేజీలు : 8 వెల : 4-00


# స్వర్ణగోపుర కుంభాభిషేకానికి సిఎంకు ఆహ్వానం



హైదరాబాద్, సూర్య టుడే యాదాద్రిలో జరుగుతున్న శ్రీశ్రీ సుదర్శనలక్ష్మీనారసింహ దివ్యస్వర్ణ విమాన గోపురమహా కుంభాభిషేక మహోత్సవానికి సిఎం రేవంత్‌రెడ్డిని ఆహ్వానించారు. బుధవారం ఈ ఉత్సవాలు ప్రారంభం అయ్యాయి. ఆదివారం 23న స్వర్ణగోపుర మహాకుంభాభిషేకం జరుగనుంది. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి శ్రీశ్రీ సుదర్శనలక్ష్మీనారసింహ దివ్యస్వర్ణ విమాన గోపురమహా కుంభాభిషేక మహోత్సవానికి ఆహ్వానించారు. సిఎంను కలిసిన వారిలో మంత్రి కొండాసురేఖ, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, దేవాదాయశాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, యాదగిరిగుట్ట ఆలయ ఈవో, ఆలయ అర్చకులు ఉన్నారు. ఈ మేరకు ఆహ్వాన పత్రం అందించారు. ఆలయ పూజారులు సిఎం రేవంత్‌కు ఆశీర్వచనం చేశారు.

# ఢిల్లీ సిఎం ప్రమాణ కార్యక్రమంలో ఆసక్తికర సంఘటన


- పవన్ కళ్యాణ్ వస్త్రధారణపై మోడీ ఆశ్చర్యం
- హిమాలయాలకు వెళుతున్నారా అంటూ...సెటైర్లు
- నవ్వులు పూయించిన మోడీ వ్యాఖ్యలు



న్యూఢిల్లీ,**సూర్యటుడే న్యూస్**

దేశ రాజధాని హస్తినలో ఢిల్లీ సీఎం ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆసక్తికర ఘటన చోటుచేసుకుంది. ఎపి డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ వేషధారణ చూసి ప్రధాని మోడీ ఆశ్చ్య పోయారు. సన్యాసం పుచ్చుకుని హిమాలయాలకు వెళుతున్నారా అంటూ చమత్కరించారు. ఢిల్లీ సిఎం ప్రమాణ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులతో పాటు ఎన్డీయే పాలిత రాష్ట్ర ముఖ్యమంత్రులు, ఎన్డీయే భాగస్వామ్య పక్షాల కీలక నేతలు హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ నుంచి సీఎం చంద్రబాబు,

మిగతా 2లో



# జీవ వైవిధ్యం కాపాడుకోవాల్సిందే

- ప్రతి ఒక్కరూ ఇందుకోసం కృషి చేయాలి

-నేషనల్ బయోడైవర్సటీ సదస్సులో మంత్రి కొండా సురేఖ

వివరాలు 2లో

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపితో బిఆర్ఎస్ కుమ్మక్కు

## అందుకే అభ్యర్థులను పోటీలో పెట్టలేదు: శ్రీధర్ బాబు

హైదరాబాద్,**సూర్యటుడే న్యూస్**

ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థినిలబెట్టకుండా ప్రత్యక్షంగా, పరోక్షంగా బిజేపీకి మద్దతు ఇస్తుందని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్.. తాము బీఆర్ఎస్ తో ఎలా నడుస్తామన్నారు. బీజేపి, బీఆర్ఎస్ లు కలిసి నడుస్తున్నాయని చెప్పారు. పట్టభద్రుల ఎన్నికలలో ఖచ్చితంగా విజయం సాధిస్తామన్నారు.. బీఆర్ఎస్ ఎన్ని ప్రయత్నాలు చేసినా కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏమీ కాదన్నారు మంత్రి శ్రీధర్ బాబు. కాంగ్రెస్ గ్రాఫ్ ఎక్కడా పడిపోలేదు... ఐదేండ్లు తమ ప్రభుత్వానికి ఢోకాలేదన్నారు. పది సంవత్సరాల్లో బీఆర్ఎస్ చేసిన అవినీతిని పకడ్బందీగా బయటికి తీస్తున్నామని చెప్పారు.

మిగతా 2లో






# ఇంటర్ పరీక్షలకు విస్తృత ఏర్పాట్లు చేయాలి

-పరీక్షా కేంద్రాల్లో అవసరమైన కనీస సౌకర్యాలు కల్పించాలి

-పరీక్షల ఏర్పాట్లను సమీక్షించిన సిఎస్ విజాయనంద్

# యూనివర్సిటీలపై కేంద్రం కుట్రలు

## కలసి పోరాడుదామని భట్టి పిలుపు

తిరువనంతపురం,**సూర్యటుడే న్యూస్**




యూనివర్శిటీలపై కేంద్రం కుట్రలపై కలిసి పోరాడుదామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు.. కేరళ తిరువనంతపురంలోని జాతీయ ఉన్నత విద్యా సమ్మేళనంలో పాల్గొన్న ఆయన.. విద్యావ్యవస్థను ఢిల్లీ నుంచి రిమోట్ కంట్రోల్ ద్వారా నడపలేరని మండిపడ్డారు. రాష్ట్రాల అవసరాలకు అనుగుణంగా విధానా లను రూపొందించాలన్నారు. విద్యా, ఆరోగ్య రంగాల్లో రాష్ట్రాల నిర్ణయాలను కేంద్రం గౌరవించా లన్నారు. రాష్ట్రాలు పరిపాలన విభాగాలే కాదు..దేశ పురోగతికి జీవనాడులని భట్టి విక్రమార్క అన్నారు. కేంద్రం యూనివర్శిటీల్లో రాష్ట్రాల పాత్రను తొలగిం చాలని చూస్తోంది. నియామకాల నుంచి అడ్మిషన్ల వరకు రాష్ట్రాలకు హక్కు లేకుండా చేసే కుట్ర చేస్తోంది. ప్రజలకు వ్యవస్థలకు సరిపోయే విద్యాసంస్థలను రాష్ట్రాలే నిర్మించుకుంటాయి. ఒక రాష్ట్రానికి మరొక రాష్ట్రానికి పోలిక ఉండదు. సొంత నిర్ణయాలు లేకుండా నాణ్యమైన విద్యను ఏ రాష్ట్రం అందించలేదు. రాష్ట్రాలు ఒక ఉమ్మడి లక్ష్యంతో ఐక్యమె నపుడు కేంద్రం తప్పక వినాలి. ఒక రాష్ట్ర విద్యార్థుల నాడి ఆ రాష్ట్రానికి తెలుస్తుంది అని భట్టి అన్నారు.



# కూటమి నేతల్లో ఎక్కడా సమన్వయ లోపం లేదు

- వెన్ను నొప్పి కారణంగానే కొన్నికార్యక్రమాలకు దూరంగా ఉన్నా
- ఆర్థిక ఇబ్బందులు ఉన్నా కార్యక్రమాలు కొనసాగిస్తున్నాం
- ఎపి డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ స్పష్టీకరణ



న్యూఢిల్లీ,**సూర్యటుడే న్యూస్**:ఏపీలో మూడు పార్టీల నేతలు సమన్వయంతోనే కలిసి ముందుకు వెళుతున్నట్లు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఢిల్లీలో సిఎం రేఖాగుప్తా ప్రమాణ స్వీకారానికి గురువారం హాజరైన ఆయన మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. వెన్ను నొప్పి కారణంగానే రాష్ట్రంలో కొన్ని సమావేశాలకు హాజరుకా లేకపోయానని.. ఇప్పటికీ వెన్ను నొప్పి తీవ్రంగా బాధిస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలకు కట్టుబడి పనిచేస్తోందని చెప్పారు.

మిగతా 2లో

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
శుక్రవారం 21
ఫిబ్రవరి 2025

# మిర్చి రైతులను ఆదుకుంటాం

ఢిల్లీ, మిర్చి రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ధర పతనంపై కేంద్రంతో మాట్లాడాం. ఎప్పుడూ లేని విధంగా ఈ సారి రేట్లు పడిపోయాయి. గతంలో అంతర్జాతీయ మార్కెట్ బాగుండటంతో రైతులకు మంచి ధర వచ్చిందన్నారు. ప్రస్తుతం అంతర్జాతీయంగా డిమాండ్ తగ్గడంతో ధరలు పడిపోయాయి. మిర్చి రైతుల సమస్యలను కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ దృష్టికి తీసుకెళ్లాం. కేంద్రమంత్రి పర్యటనలో ఉన్నందున వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతుల సమస్యలను వివరించాం. శుక్రవారం అధికారులతో కేంద్రమంత్రి సమీక్షిస్తారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. మిర్చి ధర పతనంపై సీఎం చంద్రబాబు కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో సమావేశమయ్యారు.

**రైతులను ఆదుకోవాలని కేంద్రాన్ని కోరాం:**
ఈ యేడాది 12 లక్షల మెట్రిక్ టన్నులు మిర్చి సేకరించాల్సి ఉంది. ఇప్పటికే 4 లక్షల మెట్రిక్ టన్నుల మిర్చి మార్కెట్‌కు వచ్చింది. దాదాపు 5 లక్షల ఎకరాల్లో ఈ యేడాది రాష్ట్రంలో మిర్చి సాగైంది. ఎప్పుడూ లేనంతగా రేట్లు పడిపోయాయి. ఎట్టి పరిస్థితుల్లో రైతులను ఆదుకోవాలని కేంద్రాన్ని కోరాం. మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ కింద 25 శాతం మాత్రమే ఇస్తారు. సాగు ఖర్చులను లెక్కలు వేసి ధరలు నిర్ణయించాలి. అవన్నీ సరిచేయాలని కేంద్రమంత్రిని కోరాం. దీనిపై శుక్రవారం సమావేశమై చర్చించిన తర్వాత స్పష్టత ఇస్తామని కేంద్రమంత్రి చెప్పారు. ఏ విధంగానైనా రైతులను ఆదుకోవడం ముఖ్య ఉద్దేశం. శనివారం వ్యాపారులు, మార్కెట్ కమిటీ ప్రతినిధులతో మాట్లాడి ధరల పతనానికి కారణాలు తెలుసుకుంటా. ఇప్పటికే కేంద్రానికి 3 సార్లు లేఖలు రాశాం. రాష్ట్ర ప్రభుత్వం నుంచి కూడా అధికారులు వచ్చి కేంద్ర అధికారులతో మాట్లాడారు. మా ప్రధాన ఉద్దేశం మిర్చి రైతులను ఆదుకోవాలని కోరడానికి ఢిల్లీకి వచ్చాం. రైతులు నష్టపోకుండా ఏం చేయాలో చేస్తాం.

**రైతులను పట్టించుకోని వారు మాట్లాడుతున్నారు...**
పంటలకు సంబంధించి ధరలు ఒక్కోసారి తగ్గుతాయి. ఒక్కోసారి పెరుగుతాయి. రైతులకు గతంలో ఏమీ చేయలేని వారు ఇప్పుడొచ్చి మాట్లాడుతున్నారు. 2019కి ముందు ధరలు తగ్గితే దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.138 కోట్లు విడుదల చేసి మిర్చి రైతులను ఆదుకున్నాం. మళ్లీ డబ్బులివ్వబోయేది ఎన్డీయేనే. బాధ్యత లేకుండా మిర్చి యార్డులోకి వెళ్లారు. ఎన్నికల కోడ్ అన్ని రాజకీయ పార్టీలకు వర్తిస్తుంది. కానీ పోటీలో మేం లేం కాబట్టి మాకు వర్తించదని చెప్తున్నారు. ఎన్నికల కమిషన్ వెళ్లొద్దని చెప్పినా వినకుండా వెళ్లారు. ఇల్లీగల్ పనులు చేసి సెక్యూరిటీ కావాలని అడిగారు. మీరు చేసే ఇల్లీగల్ పనులకు పోలీసులు రక్షణగా ఉండాలా? నేరాలు చేస్తుంటే మీ వెనక పోలీసులు రావాలా?

**జల్ జీవన్, పోలవరంపై చర్చ**
జలశక్తి శాఖమంత్రి సీఆర్ పాటిల్‌ను కూడా కలిసి జల్ జీవన్ మిషన్, పోలవరంపై చర్చించాం. పోలవరం పనులు సజావుగా సాగుతున్నాయి. 2027 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. నదుల అనుసంధానంపైనా చర్చించాం. సముద్రంలోకి వృథాగా వెళ్లే నీరు ఉపయోగించుకుంటే రాష్ట్రంలో కరవు లేకుండా ఉంటుంది. పోలవరం నుంచి బనకచర్ల నీళ్లు తీసుకెళ్లేందుకు కేంద్ర సహకారం కోరాం. దీనిపై అధ్యయనం చేయడానికి కేంద్ర ప్రతినిధులు కూడా రాష్ట్రానికి వస్తారు. జల్ జీవన్ మిషన్ పథకంలో భాగంగా ఇంటింటికీ కుళాయి నీటిని అందించాలన్నది లక్ష్యం. కానీ గత ప్రభుత్వం ఈ పథకాన్ని ఒక్కశాతం కూడా ఉపయోగించుకోలేదు. రాష్ట్రానికి రూ. 27 వేల కోట్లను కేంద్రం మంజూరు చేసింది. పైపులైన్ల ద్వారా కాకుండా బోరు బావుల ద్వారా ఇస్తామని చెప్పారు. కేంద్రం ఇచ్చిన రూ.50 వేల కోట్ల నిధులను యూపీ ఖర్చు చేసింది. గుజరాత్‌లో ఇంటికంటికీ కుళాయి ద్వారా నిరంతరంగా నీళ్లు ఇస్తున్నారు. కేంద్రం ఈ పథకాన్ని మళ్లీ నిబంధనలు మార్చి 2028కి పనులు పూర్తి చేయాలని సమయం పెంచింది. దీని ప్రకారం గతంలో కేటాయించిన రూ.27 వేల కోట్లు మాత్రమే వస్తాయి. రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో కుళాయి ద్వారా నీరివ్వాలంటే అదనంగా రూ.54 వేల కోట్లు అవసరం. దీనిపై కూడా కేంద్రంతో మళ్లీ సంప్రదిస్తాం. ప్రస్తుతం రూ.27 వేల కోట్లకు డీపీఆర్ సిద్ధం చేసి కేంద్రాన్ని నిధులు కోరతాం.

**తప్పుడు విధానాలతో ప్రజలకు నష్టం...**
గత ప్రభుత్వం అవలంభించిన తప్పుడు విధానాల వల్ల ప్రజలు ఏ విధంగా నష్టపోతారో ఈ జల్ జీవన్ మిషన్ ఒక ఉదాహరణ. 93 కేంద్ర ప్రాయోజిత పథకాలను ఐదేళ్ల పాటు నిర్వీర్యం చేశారు. వాటిల్లో కొన్ని పథకాలకు మేము వచ్చాక మ్యాచింగ్ గ్రాంట్ కేటాయించి నిధులు ఖర్చు చేసి యూసీలు ఇచ్చాం.
కేంద్రం ఇచ్చే పథకాలు ఉపయోగించుకుంటే రాష్ట్రానికి ఎంతో మంచి జరుగుతుంది. కానీ గత ప్రభుత్వ చేతకాని పాలన వల్ల సమస్యలు వచ్చి పడ్డాయి. వాటిని పరిష్కరించుకుంటూ ముందుకెళ్తున్నాం.

## ఢిల్లీ సిఎం ప్రమాణ కార్యక్రమంలో ఆసక్తికర సంఘటన

(మొదటి పేజి (తరువాయి)

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పవన్ కళ్యాణ్ దీక్షలో ఉండటంతో ప్రత్యేక దుస్తులతో ఈ కార్యక్రమంలో కనిపించారు. ప్రధాని మోదీ వేదికపైకి రాగానే అక్కడున్న నేతలను పలకరించారు. తొలుత గోవా సీఎం ప్రమోద్ సావంత్, ఆ తరువాత మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్‌కు నమస్కరిస్తూ ముందుకు సాగిన మోదీ, ఆ తర్వాత మహారాష్ట్ర మరో డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ షిండేను పలకరించారు. ఆ తర్వాత ఫడ్నవీస్‌తో పాటు మిగతా ఎన్డీయే భాగస్వామ్య పక్షాలకు నమస్కరించుకుంటూ ముందుకుసాగిన మోదీ.. పవన్ కళ్యాణ్ కనిపించగానే ఒక్కనిమిషం పాటు అలా ఆగిపోయారు. పవన్ వస్త్రాదారణ చూసిన మోదీ నవ్వుతూ హిమాలయాలకు వెళ్లామనుకుంటున్నావా అంటూ చమత్కరించారు. మోదీ మాటలకు పడిపడి నవ్విన పవన్ కళ్యాణ్ అలాంటిదేమి లేదంటూ సమాధానమిచ్చారు. వెంటనే నీ ముందు చాలా బాధ్యతలు ఉన్నాయి.. వాటిని చూసుకో అంటూ మోదీ పవన్ కళ్యాణ్ చేతిలో చేయి వేసి పలకరించారు. మోదీ మాటలకు పవన్ కళ్యాణ్ వెనుక ఉన్న కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు సైతం నవ్వుతూ కనిపించారు. వేదికపై ఉన్నవారందరికి నమస్కరిస్తూ ముందుకుసాగిన మోదీ పవన్ వద్ద కొద్దిసేపు ఆగి.. ప్రత్యేకంగా మాట్లాడటంపై భిన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పవన్‌పై మోదీ మరోసారి తన అభిమానాన్ని చూపించారంటూ జనసైనికులు కామెంట్స్ చేస్తున్నారు. అయితే వేదికపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఆయన వస్త్రధారణ చూసి పీఎం మోదీ సైతం ఆశ్చర్యపోయినట్లు తెలుస్తోంది. ఇటీవల కాలంలో పవన్ కళ్యాణ్ సనాతన ధర్మం కోసం మాట్లాడుతున్నారు. సనాతన ధర్మ పరిరక్షణకు జనసేన పోరాడుతుందని ప్రకటించారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపితో బిఆర్ఎస్ కుమ్మక్కు

(మొదటి పేజి (తరువాయి)

వామన్ రావు దంపతుల హత్యకేసు సుప్రీంకోర్టులో విచారణ జరుగుతోందన్నారు.హత్య రాజకీయాలను క్షమించేది లేదని.. భూపాలపల్లి హత్య విషయంలో ప్రభుత్వం సీరియస్ గా ఉందన్నారు. ఖచ్చితంగా తప్పు చేసినవారికి శిక్ష పడుతుందన్నారు. నరేందర్ రెడ్డిపై బీజేపీ నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని చెప్పారు శ్రీధర్ బాబు. నరేందర్ రెడ్డి ఎన్నిక కాదు ఇది....కాంగ్రెస్ పార్టీ ఎన్నిక అని అన్నారు. 317 జీవో బీఆర్ఎస్ తీసుకొస్తే బీజేపి మద్దతు తెలిపిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే 317 జీవో ద్వారా అన్యాయం జరిగిన వారికి వెసులుబాటు కల్పించామన్నారు. 317 జీవో గురించి మాట్లాడే హక్కు బండి సంజయ్ కి లేదన్నారు.

## ఎస్సీ వర్గీకరణలో మోడీ,రేవంత్ పాత్ర ఏమీ లేదు

**– సుప్రీం తీర్పుతోనే దళితులకు బాసట– ఎమ్మెల్సీ కవిత వెల్లడి**



హైదరాబాద్,ఫిబ్రవరి20: సుప్రీంకోర్టు తీర్పు వల్లే ఎస్సీ వర్గీకరణకు బాటలు పడ్డాయని, ఈ విషయంలో ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం రేవంత్ రెడ్డి చేసిందేమీ లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. ఎమ్మెల్సీ కవిత నివాసంలో దళితబంధు సాధన సమితి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. ఎస్సీ వర్గీకరణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాత్ర ఏమీ లేదు. షమీమ్ అక్తర్ కమిషన్ నివేదికను బయటపెట్టి.. వెంటనే వర్గీకరణ చేయాలి. దళితుల మధ్య పంచాయితీ పెట్టవద్దు? ఎవరికీ అన్యాయం జరగకుండా వర్గీకరణ ఉండాలి. ఎస్సీ వర్గీకరణ పేరు చెప్పి సీఎం రేవంత్ రెడ్డి మరో మోసం చేశారు. వర్గీకరణకు, ఉద్యోగాల కల్పనకు ముఖ్యమంత్రి లింక్ పెడుతున్నారు. వర్గీకరణ వంకతో జాబ్ క్యాలెండర్ అమలును నిలిపివేయవద్దు. కోర్టు తీర్పు వచ్చి 6 నెలలు గడిచినా ఆలూలేదు చూలు లేదన్నట్లుగా ఉందని కవిత విమర్శించారు. రేవంత్ రెడ్డి మాటలు చెబితే నమ్మరని ఢిల్లీ నుంచి ప్రియాంగా గాంధీని తీసుకొచ్చి హామీ ఇప్పించారు. దళిత కుటుంబాలకు రూ. 10 లక్షలకు బదులు 12 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చి మోసం చేశారు. ముఖ్యమంత్రికి ప్రభుత్వాన్ని నడపడం చేతకావడం లేదు. సీఎం రేవంత్ రెడ్డి రాష్టాన్ని అప్పుల కుప్పగా చేశారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను సీఎం రేవంత్ రెడ్డి కుదేలు చేశారు. ఇప్పటికే కేసీఆర్ మంజూరు చేసిన దళిత బంధు నిధులను విడుదల చేయాలి. ధైర్యం ఉంటే 18 వేల దళిత కుటుంబాలకు దళిత బంధు డబ్బులను డిమాండ్ చేయాలి. బ్జడెట్ ప్రవేశపెట్టే ముందే ఈ డబ్బులు విడుదల చేయాలి. ఎస్సీలకు బ్జడెట్‌లో 33 వేల కోట్లు కేటాయించి? కేవలం 9800 కోట్లే ఖర్చు చేశారని కవిత తెలిపారు. రేవంత్ రెడ్డిది మనసున్న ప్రభుత్వం కాదు.. మానవత్వం కూడా లేదు. రేవంత్ రెడ్డి ఆలోచన చిన్నది.. చూపు పెద్దవాళ్లపైనే ఉంది. అందుకే 125 అడుగుల అంబేద్కర్ విగ్రహానికి పూలదండ కూడా వేయలేదు. అంబేద్కర్‌ను, ఆయన వారసులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవమానిస్తున్నారు.

# ఇంటర్ పరీక్షలకు విస్తృత ఏర్పాట్లు చేయాలి

అమరావతి, భీమోదయం: మార్చి 1వ తేదీ నుండి 20వ తేదీ వరకూ ఇంటర్మీడియెట్ పరీక్షలు జరగన్నాయి. మార్చి 1నుండి 19 వరకూ ప్రథమ సంవత్సర పరీక్షలు, 3 నుండి 20 వరకూ ద్వితీయ సంవత్సర పరీక్షలు రోజూ ఉదయం 9గం.ల నుండి మధ్యాహ్నం 12 గం.ల వరకూ జరగనుండగా 26 జిల్లాల్లో 1535 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయగా మొత్తం 10 లక్షల 58వేల 892 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయనున్నారు. అదే విధంగా ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ సొసైటికి సంబంధించిన ఇంటర్మీడియెట్ పరీక్షలు మార్చి 3 నుండి 15వ తేదీ వరకూ జరగనుండగా 325 కేంద్రాల్లో ఈపరీక్షలకు మొత్తం 67వేల 952 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయనున్నారు. ఈపరీక్షల ఏర్పాట్లపై గురువారం రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ విద్యాశాఖ అధికారులతో సమీక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి-ఏప్రిల్ నెలలు పరీక్షల మాసాలని కావున ఆయా పరీక్షలు సజావుగా సాగేందుకు తగిన విస్తృత ఏర్పాట్లు చేయాలని కలక్టర్లు, ఎస్పిలను ఆదేశించారు. ఈపరీక్షలకు సంబంధించి 1535 కేంద్రాలను ఏర్పాటు చేయగా వాటిలో 68 కేంద్రాలను సెన్సిటివ్,36 కేంద్రాలు వల్నరబుల్ కేంద్రాలుగా గుర్తించడం జరిగిందని అక్కడ గతంలో జరిగిన సంఘటనలను దృష్టిలో ఉంచుకుని కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని సిఎస్ విజయానంద్ ఆదేశించారు. వేసవి దృష్ట్యా ఆయా పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, ప్రథమ చికిత్స ఏర్పాట్లు, విద్యుత్, బెంచ్ లు వంటి కనీస సౌకర్యాలు అందుబాటులో ఉండే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని సిఎస్ విజయానంద్ కలక్టర్లకు స్పష్టం చేశారు. పరీక్షల సమయంలో పేపరు లీకేజి వంటి వదంతలు తప్పుడు వార్తలు ప్రసారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు వీలుగా పరీక్షా కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో 144వ సెక్షన్ కింద నిషేధాజ్ఞలు జారీ చేయాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల పరిధిలో పరీక్షల సమయంలో జిరాక్సు కేంద్రాలు, నెట్ కేంద్రాలు మూసి ఉంచేలా చర్యలు తీసుకోవాలని సిఎస్ ఆదేశించారు.విద్యాశాఖ కార్యదర్శి కె.శశిధర్ మాట్లాడుతూ ఇంటర్మీడియెట్, ఎపి ఓపెన్ స్కూల్ ఇంటర్మీడియెట్ పరీక్షల నిర్వహణకు విస్తృతమైన ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. పరీక్షలు జరిగే రోజుల్లో ఆయా పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు సకాలంలో చేరుకునే విధంగా ఆర్టీసీ తగిన బస్సులను నడపాలని చెప్పారు. పరీక్షల నిర్వహణలో ఫిర్యాదుల స్వీకరణకు రాష్ట్ర స్థాయిలో టోల్ ఫ్రీ నంబరు 1800 425 1531 కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అదే విధంగా జిల్లా కేంద్రాల్లో కూడా కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేయాలని కలక్టర్లకు సూచించారు.
వయోజన విద్యాశాఖ డైరెక్టర్ కృతికా శుక్ల పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఏర్పాట్లను వివరిస్తూ పరీక్షా కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు,తగిన తాగునీరు అందుబాటులో ఉంచడం తోపాటు తగిన వెలుతురు ఉండాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని సూచించారు.

# కూటమి నేతల్లో ఎక్కడా సమన్వయ లోపం లేదు

(మొదటి పేజి (తరువాయి)

ఏపీని జగన్ అప్పుల కుప్పగా మార్చారని.. అందువల్ల ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని వెల్లడించారు. అయినా ఇచ్చిన హామీలు అమలు చేసుకుంటూ ముందుకు వెళుతున్నామన్నారు. పర్యావరణ, అటవీ శాఖలు తనకు చాలా ఇష్టమైన శాఖలని.. నిబద్ధతతో తన మంత్రిత్వశాఖ బాధ్యతలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ మధ్య ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ కొన్ని సమావేశాలకు దూరంగా ఉండడంపై సోషల్ మీడియాలో పలు రకాల చర్చలు జరుగుతున్నాయి.. అయితే, ఢిల్లీ సీఎం రేఖా గుప్తా ప్రమాణస్వీకారానికి.. ఎన్డీఏ సమావేశానికి హాజరైన పవన్ కల్యాణ్.. మీడియా చిట్‌చాట్‌లో కీలక వ్యాఖ్యలు చేశారు.. ఏపీలో సమన్వయంతోనే కలిసి ముందుకు వెళ్తున్నామని స్పష్టం చేశారు. వెన్ను నొప్పి కారణంగానే ఏపీలో కొన్ని సమావేశాలకి హాజరుకాలేకపోయానన్న ఆయన.. ఇప్పటికీ వెన్ను నొప్పి తీవ్రంగా బాధిస్తోందన్నారు.. ఢిల్లీ సీఎం ప్రమాణస్వీకారం వేదికపై ఎన్డీఏ నేతలను అందరినీ పలకరిస్తూ ముందుకు సాగిన ప్రధాని మోడీ.. ఏపీ డిప్యూటీ సీఎంను ప్రత్యేకంగా పలకరించారు.. ఇద్దరి మధ్య సరదా సంభాషణ సాగినట్టు ఆ



దృశ్యాలను చూస్తుంటే స్పష్టమవుతుండగా.. ఆ ర్వాత మీడియాతో మాట్లాడిన పవన్ కల్యాణ్.. మీరు హిమాలయాలకు వెళ్తున్నారా? అంటూ ప్రధాని మోడీ ప్రశ్నించారని.. వేదిక పైకి వచ్చే సమయంలో ఎన్డీఏ నేతలందరినీ పలకరించిన మోడీ.. ప్రత్యేక వస్త్రధారణలో ఉన్న పవన్ ను చూసి కొద్దిసేపు ముచ్చటించారు.. మోడీ ఏం మాట్లాడారని మీడియా ప్రతినిదులు ప్రశ్నించగా.. వివరాలు వెల్లడించిన ఆయన.. ప్రధాని నాపై చాలాసార్లు జోకులు వేస్తుంటారు.. ఈ రోజు నా వస్త్రధారణ చూసిన తర్వాత అన్నీ వదిలేసి హిమాలయాలకు వెళ్తున్నావా? అని ప్రధాని అన్నారు.. అలాంటిదేమీ లేదని నేను చెప్పాను.. చేయాల్సింది చాలా ఉంది అని ప్రధాని మోడీకి చెప్పానంటూ ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెల్లడించారు.

## జీవ వైవిధ్యం కాపాడుకోవాల్సిందే

రంగారెడ్డి,ఫిబ్రవరి20: దెబ్బతింటోన్న జీవవైవిధ్య పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు.. మన పర్యావరణం, నీరు, భూ పరిరక్షణ కోసం చర్యలు తీసుకోవాలని మంత్రి కొండా సురేఖ సూచించారు. రంగారెడ్డి జిల్లా కన్హ శాంతి వనంలో తెలంగాణ బయోడైవర్సిటీ బోర్డు ఏర్పాటు చేసిన నేషనల్ బయోడైవర్సిటీ కాన్ఫరెన్స్ -2025లో మంత్రి కొండా సురేఖ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నేషనల్ బయోడైవర్సిటీ కాన్ఫరెన్స్ 20, 21, 22 తేదీలలో రంగారెడ్డిలో మూడు రోజుల పాటు జరగనుందన్నారు. జీవవైవిధ్య పరిరక్షణ దిశగా సంరక్షణ, పరిశోధన, అధ్యయన రంగాలకు ఉపయుక్తంగా ఈ జీవవైవిధ్య సదస్సు ఉపయోగపడుందని మంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సదస్సులో పాల్గొన్న విద్యార్థులు, యువ సైంటిస్టులకు జీవ వైవిధ్యం కోసం పని చేయాలని మంత్రి సురేఖ కోరారు.
తెలంగాణ ఎన్నో విధాలైన సహజమై ప్రాంతాలకు నెలవు, అడవులు, పచ్చిక బయళ్ళు, తడి నేలలు, వృక్షాలు, జంతువులు మన ప్రాంతంలో ఉన్నాయన్నారు.

సూర్య తెలుగు దిన పత్రిక

శుక్రవారం 21 ఫిబ్రవరి 2025

# అక్రమంగా గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

ఆదిభట్ల, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 20
అక్రమంగా గంజాయి విక్రయిస్తున్న ఒక యువకుడిని పోలీసులు అరెస్టు చేసిన ఘటన గురువారం రోజు ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. నిందితుడి నుంచి 1.2కేజీల గంజాయి తో పాటు ఒక షిఫ్ట్ కారు, మొబైల్ ఫోన్ ను స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే ఆదిభట్ల సి ఐ రాఘవేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం రాగన్నగూడ లో నివసిస్తున్న నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట గ్రామానికి చెందిన మహమ్మద్ సమీర్ (అలియాస్)ఫరీద్ వయస్సు 24 సంవత్సరాలు వృత్తి డ్రైవింగ్. డ్రైవింగ్ ద్వారా వచ్చే డబ్బులు జల్సాలకు సరిపోక అక్రమంగా గంజాయి విక్రయిస్తున్నాడు
. పక్కా సమాచారంతో ఆదిభట్ల పోలీసులు రాగన్న గూడలో ఓ ఇంటిపై దాడి చేసి మహమ్మద్ సమీర్ ను అదుపులోకి తీసుకుని అతని నుండి గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు ఆదిభట్ల పోలీసులు కేసు నమోదు చేసి నిందితున్ని రిమాండ్ కు తరలించారు. గతంలో ఇతనిపై వివిధ పోలీస్ స్టేషన్ లలో ఆస్తి నేరాలతో పాటు గంజాయి కేసు కూడా ఉన్నాయని ఆదిభట్ల సీఐ రాఘవేందర్ రెడ్డి తెలిపారు.

## అద్దె కార్లను తీసుకుని విక్రయిస్తున్న ముఠా

హైదరాబాద్,ఫిబ్రవరి20 కార్లను అద్దెకు తీసుకుని వాటిని విక్రయిస్తున్న ముఠా సూత్రధారిని పోలీసులు అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి 26 కార్లు స్వాధీనం చేసుకున్నారు. కేసు వివరాలను
బాలానగర్ డీసీపీ సురేష్ కుమార్ మీడియాకు వెల్లడించారు. ఏపీలోని అంబేద్కర్ కోనసీమ జిల్లాకు చెందిన విశ్వఫణీంద్ర జీవనోపాధి కోసం హైదరాబాద్ గాజులరామారంలో వీవీఆర్ కార్ ట్రావెల్స్ ప్రారంభించాడు. అద్దె చెల్లింపు హామీ ఇచ్చి కారు యజమాని శశిధర్‌తో వాహన లీజుకు ఒప్పందం చేసుకున్నాడు.రెండు.. మూడు నెలలు సక్రమంగా అద్దె చెల్లించి ఆ తర్వాత బకాయి పెట్టాడు. కొన్ని రోజులకు కార్యాలయం మూసేసి పరారయ్యాడు. దీంతో శశిధర్ జగద్గిరిగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు విశ్వఫణీంద్రను అదుపులోకి తీసుకొని విచారించగా.. తీగ లాగితే డొంక కదిలినట్టుగా అతడి నేరాల చిట్టా బయటపడింది. అనేక మందితో అ÷-దదె ఒప్పందాలు చేసుకుని కార్లతో ఉడాయించి వాటిని విక్రయించినట్టుగా గుర్తించారు. ఈ స్కామ్‌లో మరో ముగ్గురు.. రమణ, సత్యనారాయణ, వెంకటేశ్ పాత్ర ఉన్నట్టు తేల్చారు. ఈ ముగ్గురూ పరారీలో ఉన్నారు. తెలంగాణలో తనఖా పెట్టిన కొన్ని కార్లు, ఆంధ్రాలో తక్కువ ధరకు విక్రయించిన.. మొత్తం 26 కార్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వాటి విలువ దాదాపు రూ.2.5కోట్ల వరకు ఉంటుందని అంచనా.


## వివేకా పిఎ ఫిర్యాదుపై పోలీసుల విచారణ

కడప,ఫిబ్రవరి20 మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డి పీఏ కృష్ణారెడ్డి ఇచ్చిన ఫిర్యాదుపై పోలీసుల విచారణ ముగిసింది. వివేకా హత్య కేసులో వైకాపా నాయకుల పేర్లు చెప్పాలని సీబీఐ ఎస్పీ రామ్‌సింగ్ కొట్టారని, ఆయన చెప్పినట్లు వినాలని వివేకా కుమార్తె సునీత, ఆమె భర్త రాజశేఖర్‌రెడ్డి తమను బెదిరించారని కృష్ణారెడ్డి 2022లో పులివెందుల కోర్టులో ప్రైవేటు ఫిర్యాదు దాఖలు చేశారు. కోర్టు ఆదేశాలతో పోలీసులు అప్పట్లో వారి ముగ్గురిపై కేసు నమోదు చేశారు. దీనిపై తాజాగా విచారణ చేపట్టిన పులివెందుల పోలీసులు తప్పుడు ఫిర్యాదుగా తేల్చారు. ఈ మేరకు పులివెందుల కోర్టులో తుది నివేదికను డీఎస్పీ మురళీ నాయక్ సమర్పించారు.
పోలీసులు ఇచ్చిన నివేదికను మేజిస్ట్రేట్ పరిశీలించనున్నారు. ఫిర్యాదు తప్పుగా నిర్ధరణ అయిందని తేలడంతో కృష్ణారెడ్డికి డీఎస్పీ నోటీసులు ఇచ్చారు. ఈ కేసులో 23 మంది సాక్షులను విచారించామని డీఎస్పీ కోర్టుకు తెలిపారు. ఇదే కేసు విషయమై సునీత దంపతులు గురువారం పులివెందుల డీఎస్పీని కలిసి ఆరా తీశారు.

## కృష్ణాజలాలపై మొదటి ద్రోహి కెసిఆర్


హైదరాబాద్,ఫిబ్రవరి20 కృష్ణా జలాల విషయంలో తెలంగాణకు అన్యాయం చేసిన మొదటి ద్రోహి కేసీఆరే అని కేంద్రమంత్రి బండి సంజయ్ ఆరోపించారు. దక్షిణ తెలంగాణ ఏడారి కావడానికి మొదటి కారణం కాంగ్రె అయితే రెండో కారణం బీఆర్ఎస్ అని విమర్శించారు. చేపల పులుసు, బిర్యానీలు తిని తెలంగాణ ప్రజలకు తీరని ద్రోహం చేశారని మండిపడ్డారు. వాస్తవానికి తెలంగాణకు 575 టీఎంసీల నీటి వాటా రావాల్సి ఉండగా..కేసీఆర్ 299 టీఎంసీ లకే ఓకే చెప్పారని, ఈ విషయాన్ని తాను ఆధారాలతో సహా బయటపెట్టానని అన్నారు. దీనిపై ఇప్పటి వరకు కేసీఆర్ సమాధానం చెప్పలేదని అన్నారు. ఎస్ఎల్బీసీ ప్రారంభం కాకపోవడాని కి కారకులెవరని బండి సంజయ్ ప్రశ్నించారు. కృష్ణా జలాల విషయంలో మొదట గళమెత్తిందే బీజేపీ అని, అపెక్స్ కౌన్సిల్ సమావేశాన్ని ఏర్పాటు చేయించినా కేసీఆర్ అబద్దాలు చెప్పా రని అన్నారు. నల్లగొండ, ఖమ్మం, పాలమూరు జిల్లాలకు అన్యాయం జరుగుతుంటే కాంగ్రెస్ నాయకులు కండ్లు మూసుకొని కూర్చున్నారని మండిపడ్డారు. ఈ రెండు పార్టీలు తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీకి ఎమ్మెల్సీ ఎన్నికల్లో క్యాండిడే ట్లు కరువయ్యారని, ఇక పార్టీ ఎక్కడుంటుందని బండి సంజయ్ ప్రశ్నించారు. కాంగ్రెస్, బీఆర్ఎ స్ చీకటి మిత్రులని అన్నారు. ఢిల్లీకి వెళ్లి కాంప్ర మైజ్ అయ్యారనని చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు అనుకూలంగా ఉండేందుకే అభ్య ర్థులను నిలబెట్టకుండా కేసీఆర్ లోపాయికారీ ఒప్పందం చేసుకున్నారని ఆరోపించారు.తెలంగాణ రాష్ట్రంలో అన్నిరంగాల అభివృద్ధికి కేందప్రభుత్వం నిధులు ఇస్తోందని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. రైతులను అన్నివిధాలా కేంద్రం ఆదుకుంటుందని అన్నారు. ఆరు గ్యారెంటీలను తెలంగాణలో సీఎం రేవంత్‌రెడ్డి ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ఆరు గ్యారెంటీ స్కీంల్లో ఎన్ని అమలు చేస్తున్నారో దమ్ము ఉంటే చర్చకు సిద్ధమా అని బండి సంజయ్ కుమార్ సవాల్ విసిరారు. వాళ(గురువారం) హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు, గ్రాంట్లపై తాము చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. రేవంత్ రెడ్డి సిద్ధమా అని ఛాలెంజ్ చేశారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కంకణాల వెంకట్ రెడ్డి



చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 20చింతపల్లి మండల కేంద్రము లోని సాయి సుమంగళి గార్డేన్స్ లో జరిగిన వర్కాల గ్రామానికి చెందిన యం.ఆర్.పి.యస్ రాష్ట్ర నాయకులు వింజమూరి కృష్ణయ్య కుమారుడు పవన్- పవిత్ర వివాహ వేడుకలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఎర్ర జగన్,యాదగిరి,మేకల వెంకటయ్య,ఆరెకంటి రాధాకృష్ణ,జంగయ్య,నసర్లపల్లి యం.పి.టి.సి చెట్టిపల్లి రాములు,డీలర్ వెంకటయ్య, కుమార్ తదితరులు పాల్గొన్నారు.


## చికిత్స పొందుతూ గుర్తుతెలియ వ్యక్తి మృతి



ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 20 ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడు గ్రామానికి చెందిన ఎక్కే శ్రీనివాస్ 15 వతేదీ సాయంత్రం తన పొలంవద్ద ఉండగా ఒకగుర్తు తెలియని వృద్ధుడు అనారోగ్యంతో బాధపడుతూ అతని దగ్గరికి రాగా, శ్రీనివాస్ అతనితో మాట్లాడే ప్రయత్నం చేయగా వృద్ధుడు వేరే భాషలో మాట్లాడాడని అతడి ఆరోగ్యం బాగా లేకపోవడంతో శ్రీనివాస్ మానవతా దృక్పథంతో అతనికి ట్యాబ్లెట్స్ , ఆహార పదార్థాలు ఇవ్వగా ఆ వృద్ధుడు ఒకరోజు శ్రీనివాస్ పొలంలో గల గదిలో ఉండగా తర్వాతి రోజు శ్రీనివాస్ అక్కడికి వెళ్లి చూడగా ఆ వృద్ధుడు మరింత నీరసంగా కనిపించడంతో అతన్ని 108 అంబులెన్స్ కు ఫోన్ చేసి ఉస్మానియా ఆసుపత్రికి తీసుకెళ్లగా అక్కడ ఆ వృద్ధుడు చికిత్స పొందుతూ 17వ తేదినాడు ఉదయం 11:52 నిమిషాల సమయంలో చనిపోయాడని డాక్టర్లు నిర్ధారించారు. వృద్ధుడు వయసు సుమారు 65 సంవత్సరాల వయస్సు పైబడిన వ్యక్తిలాగా చూడటానికి గుండ్రని ముఖంతో నలుపు రంగులో అందజా5.3 ఫీట్ల ఎత్తుఉన్నాడని తెలిపారు. ఇతను వేరే రాష్ట్రానికి చెందిన వ్యక్తిఅని,ఈవ్యక్తి ఆచూకీ తెలిసిన వ్యక్తులు ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ ఫోన్ నెంబర్ లకు 871266 2419, 8712662361 సంప్రదించాలని సిఐ జగదీష్ తెలిపారు.

## అంతరాష్ట్రస్థాయి ఒంగోలుజాతి ఎద్దుబలప్రదర్శన... బండలాగుడు పోటీలు





ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి
షాద్ నగర్ సూర్య టుడే న్యూస్ ప్రతినిధి (ఫిబ్రవరి 20):
కేశంపేట గ్రామ పరిధిలోగల శ్రీ ధవళగిరి వెంకటేశ్వర స్వామి దేవాలయం లో కొలువైయున్న శ్రీ అలివేలుమంగ సమేత వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా కేశంపేట లో అంతరాష్ట్రస్థాయి ఒంగోలుజాతి ఎద్దుబలప్రదర్శన మరియు బండలాగుడు పోటీలు ఏర్పాటు చేశారు. ఒంగోలు జాతి ఎద్దుల బల ప్రదర్శన బండలాగుడు పోటీలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హాజరై పూజలు చేసి ఒంగోలు జాతి ఎద్దుల బలప్రదర్శన బండలాగుడు పోటీలను ప్రారంభించారు. ఈ ఎద్దుల బండలాగుడు పోటీల కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ జగదీశ్ గౌడ్, మాజీ సర్పంచ్ లు వెంకట్ రెడ్డి, తాంద్ర విష్ణు వర్ధన్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ అంజిరెడ్డి, మాజీ ఎంపిటిసి యాదయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొండారెడ్డిపల్లి శేఖర్ పంతులు, యూత్ ప్రెసిడెంట్ మురళి, నక్క రాఘవేందర్, అనిమోని శ్రీశైలం, పోషమోని గణేష్, బైకని శేఖర్, మూడవత్ శంకర్ తలసాని ప్రవీణ్ రెడ్డి నక్క చింటు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.


# మంత్రి కొండా సురేఖకు స్వాగతం పలికిన మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్



నందిగామ సూర్య న్యూస్ టుడే ఫిబ్రవరి 20
చేగూర్ కన్హా శాంతివనంకు గురువారం విచ్చేసిన తెలంగాణ మంత్రి వర్యులు కొండా సురేఖ కు చేగూర్ చౌరస్తాలో ఘన స్వాగతం పలికిన ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా ఆమెను శాలువా కప్పి సన్మానించారు..

## విద్యార్థులు నిర్దిష్ట లక్ష్యంతో చదవాలి

పి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చెల్లం పాండురంగారావు.



చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 20
చింతపల్లి మండల పరిధిలోని కుర్మేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం నాడు పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ను పి ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ చెల్లం పాండురంగారావు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరాలంటే లక్ష్యంతో చదవాలని చెడును తుంచేసి మంచిని అలవర్చుకొని ముందుకు సాగాలని మాదకద్రవ్యాలకు విష సంస్కృతికి ఆన్లైన్ గేమ్ లకు దూరంగా ఉండి చదవాలన్నారు. పి ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రభుత్వ పాఠశాలలో చదివి విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి నేటి బాలలే రేపటి పౌరులుగా ఎదగాలంటే ఎంచుకున్న మార్గం సరి అయినది కావాలని దానికోసం విద్యార్థులు కృషి చేయాలనే ఉద్దేశంతో పిఆర్ఆర్ ఫౌండేషన్ సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో లాస్ట్ మినిట్ రివిజన్ బుక్ అందించడం పాటు విద్యార్థులను విద్యతో పాటు సామాజిక అంశాలలో కూడా ముందుకు సాగేలా చైతన్యవంతం చేస్తున్నామని ఆయన అన్నారు. విద్యార్థులు తల్లిదండ్రుల నమ్మకాన్ని గురువుల శ్రమను వృధా పోకుండా గమ్యం వైపు పట్టుదలతో పయనించాలని ఆయన అన్నారు పి ఆర్ ఆర్ ఫౌండేషన్ విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం సుమారు 3000 మంది విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించడం జరుగుతుందని, దీనిని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించాలన్నారు. అనంతరం ఫౌండేషన్ చైర్మన్ చేల్లం పాండురంగారావు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతరెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు ఫౌండేషన్ మెంబర్ కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న బీబీ పాటిల్






జహీరాబాద్ సూర్య న్యూస్ ఫిబ్రవరి 20
శ్రీశ్రీ వెంకటేశ్వర దేవాలయాన్ని బ్రహ్మోత్సవాలలో భాగంగా జహీరాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు బీబీ పాటిల్, పార్లమెంట్ ఇన్చార్జి జైపాల్ రెడ్డి బుధవారం సాయంత్రం ఆలయాన్ని సందర్శించి స్వామి వారిని దర్శించుకోవడం జరిగింది.వారికి ఆలయ కమిటీ సభ్యులు మరియు ప్రధాన అర్చకులు ఘనంగా పూర్ణకుంభ స్వాగతం పలికారు.ఆలయ కమిటీ సభ్యులు వారిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ అధ్యక్షులు నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సాయి సూర్య తెలుగు దిన పత్రిక
శుక్రవారం 21 ఫిబ్రవరి 2025

## రాయికల్ ఎల్లమ్మ తల్లి చల్లగా చూడాలి.

ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి..



షాద్ నగర్ సూర్య టుడే న్యూస్ ప్రతినిధి (ఫిబ్రవరి 20)
ఫరూక్ నగర్ మండలం పరిధిలోని రాయికల్ గ్రామంలో గురువారం ఎల్లమ్మ తల్లి బోనాల సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి హాజరై ఎల్లమ్మ తల్లి పూజలు నిర్వహించిన అనంతరం మాట్లాడుతూ.. ఎల్లమ్మ తల్లి గ్రామ ప్రజలను చల్లగా చూడాలని పాడిపంటలను మరియు గ్రామస్తులను ఆయురారోగ్యాలతో ఉండే విధంగా చూడాలని అన్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ బక్కన్న యాదవ్, వెంకట్ రెడ్డి నరేష్ యాదవ్, శివ, విష్ణువర్ధన్ గౌడ్, షాద్ నగర్ నడికూడా సంతోష్ యాదవ్, సరికొండ మల్లేష్, గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు అందించాలి



చండూర్ ఫిబ్రవరి 20 (సూర్య టుడే):
చౌటుప్పల్ ప్రభుత్వాసుపత్రిలో శాశ్వత సూపరిండెంట్ నియమించి పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందించాలని, వంద పడకల హాస్పిటల్ ను త్వరితగతిన పూర్తి చేయాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధుకృష్ణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ప్రభుత్వ ఆసుపత్రిలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధుకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో వైద్యులు అందుబాటు లేకపోవడం శోచనీయం అన్నారు. ఎక్స్రే రే,స్కానింగ్ పరికరాలు అందుబాటులో ఉన్న రేడియాలిస్టు లేకపోవడంతో నిరూపయోగంగా ఉందని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి శాశ్వత సూపర్ండెంట్ నియమించాలని అన్నారు. ప్రభుత్వాసుపత్రికి అంబులెన్స్ వెహికల్ ఉన్న డ్రైవర్ లేకపోవడంతో నిరుపయోగంగా ఉందని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రిజిస్టర్లో 15 మందితో నర్సులు ఉన్న పూర్తిస్థాయిలో పనిలో లేకపోవడం విచారకరమని అన్నారు మండలంలో నేషనల్ హైవే విస్తరించడంతో ప్రభుత్వ ఆసుపత్రిలో బేసిక్స్ బెడ్స్ లేకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యమని అన్నారు ల్యాబ్ లో కంప్యూటర్ ఆపరేటర్ లేకపోవడంతో ల్యాబ్ పనులు సజావుగా సాగడం లేదని అన్నారు ల్యాబ్లో అత్యవసరంగా సిడిపి మిషన్ ఏర్పాటు చేయాలని అన్నారు. అన్ని రకాల మెడిసిన్ ను అందుబాటులో ఉంచాలని అన్నారు. నూతనంగా నిర్మిస్తున్న ఉంద పడకల హాస్పిటల్ ను సందర్శించడం జరిగింది. త్వరితగతిన వంగపడకల హాస్పిటల్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు డివైఎఫ్ఐ సర్వేలో అనేక లోపాలు బయటపడ్డాయని అన్నారు. సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని అన్నారు.ఈ డివైఎఫ్ఐ ప్రభుత్వ ఆసుపత్రి సర్వే కార్యక్రమంలో డ్యూటీ డాక్టర్ దేవేందర్ డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ ఖయ్యూమ్,గుడ్డేటి సుజిత్, డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు రత్నం శ్రీకాంత్, నాయకులు సుక్క శ్రీకాంత్, బోయ పృధ్వి, బర్రె రవితేజ, ఆస్పత్రి రోగులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 20
ఇబ్రహీంపట్నం మండలం రాయపోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2007-08 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు సీతారాంపేటలోని ఆర్చిడ్ హీవెన్ రిసార్ట్ లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళ్లనం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చదువు నేర్పిన గురువులు రామలింగం, పాండు, అంజయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చదువు నేర్పిన గురువులు ప్రేమ్ కుమార్, రేణుక, హరిప్రసాద్ మరణించడంతో వారి ఆత్మకు శాంతి కలగాలని రెండు నిమిషాలు మౌనవ్రతం పాటించారు. అనంతరం చదువు నేర్పిన గురువులను ఘనంగా సత్కరించి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. విద్యార్థులు పూర్వ విద్యార్థులు 18 సంవత్సరాలు తర్వాత కలుసుకు కలుసుకోవడంతో వారి యొక్క ఆనందాన్నీ పంచుకుంటూ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఎంతో సంతోషంతో ఈ యొక్క వేడుకను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్ ప్రజా వ్యతిరేక బడ్జెట్


### తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ




చండూర్ ఫిబ్రవరి 20 (సూర్య టుడే):
పార్లమెంట్లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజా వ్యతిరేక బడ్జెట్ అని, కార్పొరేట్ శక్తులకుఅనుకూలమైన బడ్జెట్ అని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ అన్నారు. గురువారం చండూరు మండల కేంద్రంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో( సిఐటియు, రైతు, కల్లుగీత కార్మిక సంఘం, చేతి వృత్తిదారుల సంఘం )కేంద్ర బడ్జెట్ కు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్ర బడ్జెట్లో మోడీ ప్రభుత్వం ప్రజల మౌలిక అవసరాలకు కేటాయింపులు తగ్గించి, సంపన్నులకు రాయితీలు పెంచిందని, సామాన్య ప్రజలకు తీరని ద్రోహం చేసిందని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు. దేశంలో 200 మంది శతకోటీశ్వ రులపై 4 శాతం సంపద పన్ను ప్రవేశపెట్టాలని, కార్పొరేట్ పన్ను పెంచాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర హామీ కల్పించాలని ఆయన అన్నారు. భీమా రంగంలో100 శాతం ఎఫ్ డిఐ ఉపసంహరించాలని ఆయన అన్నారు. ప్రభుత్వ రంగ ప్రైవేటీకరణ, ప్రభుత్వ ఆస్తులను ప్రైవేట్ వారికి అప్పగించడం ఆపాలని, గ్రామీణ ఉపాధి హామీ పథకానికి 50 శాతం కేటాయింపులు పెంచాలని, పట్టణాలకు వర్తింపజేయాలని, ఆరోగ్య రంగానికి, విద్యారంగానికి జిడిపిలో 3 శాతం చొప్పున కేటాయించాలని ఆయన కేంద్ర ప్రభుత్వా న్ని కోరారు. ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేసేం దుకు ఆహార సబ్సిడీ పెంచాలని, ఎస్సీ ఎస్టి రంగాలకు మహిళ, శిశు సంక్షేమానికి కేటాయి ంపులు పెంచాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. స్కీం వర్కర్ల గౌరవ వేతనంతో కేంద్రం వాటాను పెంచాలని, రాష్ట్రాలకు నిధులబదిలీ పెంచాలని ఆయన అన్నారు. పెట్రోలియం ఉత్పత్తులపై సెస్సులు,సర్ చార్జీలు రద్దు చేయాలనివారు అన్నారు. కేంద్ర బడ్జెట్ ప్రజల వ్యతిరేక బడ్జెట్ అని వెంటనే పార్లమెంట్లో ఫైనాన్స్ బిల్లు ఆమోదించాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులుమొగుధాల వెంకటేశం, చేతి వృత్తిదారుల సంఘం నాయకులు చిట్టి మల్ల లింగయ్య, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కత్తుల సైదులు, నల్లగంటి లింగస్వామి, గండూరు వెంకన్న, చినరాజు, కృష్ణయ్య, రమేష్, వెంకన్న, అన్నేపర్తి ఎల్లమ్మ, బక్కమ్మ, చంద్రమ్మ, అలివేలు, కలమ్మ, రేణుక, ముత్తమ్మ, రైతు సంఘం నాయకులు కొత్తపల్లి నరసింహ, వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

# కేశంపేట్ శ్రీ ధవళగిరి వెంకటేశ్వర స్వామి సన్నిధిలో రైతు సంబరాలు

- **శ్రీ అలివేలుమంగ సమేత వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు**
- **అంతరాష్ట్రస్థాయి ఒంగోలుజాతి ఎద్దుల బలప్రదర్శన, బండలాగుడు పోటీలు**
- **ముఖ్య అతిధిగా హాజరైన షాద్ నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్**





షాద్ నగర్ సూర్య టుడే న్యూస్ (ప్రతినిధి 20): కేశంపేట గ్రామ పరిధిలోగల శ్రీ ధవళగిరి వెంకటేశ్వర స్వామి దేవాలయం లో కొలువైయున్న శ్రీ అలివేలుమంగ సమేత వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు 14-2-2025 శుక్రవారం నుండి 20-2-2025 గురువారం వరకు అంగరంగ వైభవంగా చూడముచ్చటగా ప్రతిరోజు పూజలు బ్రహ్మోత్సవాలు జాతర నిర్వహిస్తూ గురువారం అంతరాష్ట్రస్థాయి ఒంగోలుజాతి ఎద్దుబలప్రదర్శన మరియు బండలాగుడు పోటీలు ఏర్పాటు చేశారు. ఒంగోలు జాతి ఎద్దు బల ప్రదర్శన బండలాగుడు పోటీలకు ముఖ్య అతిధి గా షాద్ నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ హాజరై పూజలు చేసి ఒంగోలు జాతి ఎద్దుల బలప్రదర్శన బండలాగుడు పోటీలను ప్రారంభించారు. ఈ ఎద్దుల బండలాగుడు పోటీల ప్రదర్శన ను ప్రజలు భక్తులు తిలకించారు, అనంతరం ఎద్దుల అంతర్ రాష్ట్ర బండ పోటీలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు ప్రధానం చేశారు,ఈ కార్యక్రమం లో కేశంపేట్ మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూడ విరేశం ,కేశంపేట్ మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి,

అనసూయమ్మ, జి. బాలరాజు గౌడ్ బాలాజీ, ప్రకాష్ గౌడ్, వివిధ పార్టీ మండల ముఖ్య నాయకులు, దేవస్థాన కమిటీ నాయకులు, మండల పరిధిలోని గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని ఈ శ్రీ అలివేలు మంగమ్మ శ్రీ వెంకటే శ్వరస్వామి భాగంగా అంత్ర రాష్ట్ర బండలాగుడు కార్యక్రమం విజయవంతం చేశారు.

# అసభ్యంగా ప్రవర్తించిన తండ్రి పై కూతురు ఫిర్యాదు



ఆదిభట్ల, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 20
నాపై నా తల్లిపై అసభ్యంగా ప్రవర్తించి ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఓ అమ్మాయి ఫిర్యాదు చేసిన సంఘటన ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బాధితురాలు తన తల్లిదండ్రులకు తాను మొదటి సంతానం అని ఇద్దరు తమ్ముళ్లు (సోదరులు) ఉన్నారని పేర్కొంది. 7 సంవత్సరాల క్రితం ఆమె తల్లిదండ్రులు, వారి కుటుంబంతో కలిసి బతుకుదెరువు కోసం ఆర్జీకే కుర్మల్గూడ, మల్లాపూర్, బ్లాక్ నంబర్ 123కి వచ్చి కూలీ పని చేస్తూ జీవిస్తున్నారు. 2024 అక్టోబర్లో ఆమె దసరా సెలవులకు ఇంటికి వెళ్లగా ఆ సమయంలో ఆమెకు టైఫాయిడ్ వచ్చిబాధపడుతూ పాఠశాలకు వెళ్లడం ఆలస్యం అయింది. ఆ సమయంలో, ఆమె ఇంట్లో ఉన్నప్పుడు, ఆమె తండ్రి కూతురుతో దురుసుగా ప్రవర్తించడం ప్రారంభించాడు. ఆమె నిద్రపోతున్నప్పుడు, తండ్రి ఆమె శరీరాన్ని తాకి, అసభ్యంగా ప్రవర్తించాడు. ఆమె అరుస్తుండగా, ఆమె నోరు మూసి, ఎవరికైనా చెబితే, నిన్ను మీఅమ్మను చంపేస్తానని బెదిరించాడు. ఆమె స్నానం చేస్తున్నప్పుడు మరియు ఆమె దుస్తులు ధరించేటప్పుడు అతను చూసేవాడు. తన ఫోన్లో వీడియోలు చూస్తూ అతనుఇలా నాలుగు సార్లు ఆమెపై దాడికి ప్రయత్నించాడు. ఆమె దానిని భరించలేక ఆత్మహత్య కు ప్రయత్నించింది. ఆ సమయంలో గమనించిన ఆమె తల్లి వచ్చి ఆమెను కాపాడింది. ఆత్మహత్య చేసుకోవడానికి గల కారణాలను తల్లి ప్రశ్నించగా, తన తల్లికి జరిగినదంతా చెప్పింది. ఆ తర్వాత ఆమె తండ్రిని ప్రశ్నించగా ఎవరికైనా చెబితే ఇద్దరిని చంపేస్తానని భార్యను బెదిరించడం ప్రారంభించాడు. ఆమె ఇంటికి వచ్చిన ప్రతిసారీ అతను ఆమెతో అసభ్యంగా ప్రవర్తించేవాడు కనుక భరించలేకపోయారు. ఆమె హాస్టల్లో ఉంతోంది. గత నెలలో, ఆమె తల్లిదండ్రులు (ఆర్ జి కె కుర్మల్గూడ) మల్లాపూర్ నుండి సైదాబాద్ పిఎస్ పరిమితికి మారారు. సింగరేణి కాలనీలోని అద్దె ఇంట్లో నివసిస్తున్నారు. అయితే, ఆమె తండ్రి ప్రతిరోజూ తన తల్లిని వేధిస్తూనే ఉండడంతో కొన్ని రోజుల క్రితం బాధితురాలు హాస్టల్ నుండి ఇంటికి వచ్చిఇంట్లో పరిస్థితిని చూసిన తర్వాత ఆమె తన తండ్రిపై, అతని దుర్మార్గపు ప్రవర్తనకు ఫిర్యాదు చేయాలని నిర్ణయించుకుని తనకు తన తల్లికి రక్షణ కల్పించాలని కోరింది, చట్టం ప్రకారం అతనిపై అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆమె న్యాయం చేయాలని ఆమె అభ్యర్థించింది.
ఈ ఫిర్యాదుతో కేసు నమోదు చేసి నిందితుడైన తండ్రిని రిమాండ్ చేసామని ఆదిభట్ల సీఐ రాఘవేందర్ రెడ్డి తెలిపారు.

## ద్వారంపూడిలో అతిపెద్ద ఆదియోగి విగ్రహం

### కోయంబత్తూరు నమూనాలో ఏర్పాటు- శివరాత్రి రోజు ఆవిష్కరణ

రాజమండ్రి,ఫిబ్రవరి20 తెలుగు రాష్ట్రాల్లోనే అతిపెద్ద ఆదియోగి విగ్రహం ఏర్పాటయ్యింది. 60 అడుగుల ఎత్తు, 100 అడుగుల వెడల్పుతో ఈ విగ్రహాన్ని ఆంధ్రా శబరిమలగా ప్రసిద్ధిగాంచిన ద్వారపూడి అయ్యప్ప స్వామి ఆలయం వద్ద నిర్మించారు. మహాశివరాత్రి పర్వదినం రోజున ఈ విగ్రహాన్ని ప్రారంభించనున్నారు. తమిళనాడు రాష్ట్రం కోయంబత్తూరు ఈసా యోగా కేంద్రంలో ఉన్న ఆదియోగి విగ్రహ నమూనా ఆధారంగా అచ్చం అలాంటి విగ్రహాన్నే ద్వారపూడిలో ఏర్పాటు చేశారు. కోయంబత్తూరులో ఉన్న విగ్రహం 112 అడుగుల ఎత్తు, 82 అడుగుల వెడల్పులో ఉంటుంది. అదే నమూనాను బిక్కవోలు మండలం కొమరిపాలెం కు చెందిన శిల్పి పెద్ద రాఘవ బృందం పదినెలలు పాటు శ్రమించి ఈ విగ్రహాన్ని రూపొందించారు. సుమారు రూ.20 లక్షల వ్యయంతో పూర్తిగా సిమెంట్ తో ఈ విగ్రహాన్ని నిర్మించినట్లు ఆలయ గురుస్వామి ఎస్ఎల్ కనకరాజు తెలిపారు. ఇప్పటికే ద్వారపూడి అయ్యప్ప స్వామి ఆలయ ప్రాంగణంలో అరుదైన శివాలయం, వెంకటేశ్వర స్వామి ఆలయాలతో పాటు పదుల సంఖ్యలో ఆలయాలు రూపుదిద్దుకున్నాయి. ఇప్పుడు ఈ ఆదియోగి విగ్రహం ద్వారా ఈ ఆలయానికి మరింత ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. మండపేట మండలానికి చెందిన ఈ ద్వారపూడి.. రాజమహేంద్రవరం నుంచి 20 కిలోమీటర్లు, అనపర్తికి నుంచి రెండు కిలోమీటర్ల దూరంలో సామర్లకోట కెనాల్ రోడ్ ను ఆనుకుని ఈ ఆలయం ఉంటుంది.

## శివుడికి పంచామృత అభిషేకకం శ్రేష్ఠం

శ్రీశైలం,ఫిబ్రవరి20:పరమశివునికి అత్యంత పవిత్రమైన పండుగలలో శివరాత్రి ప్రధానమైనది. ఈ పండుగ భక్తులకు ఎంతో విశిష్టమైనది. ఈ పర్వదినాన శివుని ఆరాధించడం, శివలింగానికి పూజలు చేయడం ఎంతో పుణ్యప్రదమని నమ్ముతారు. ఈ సమయంలో శివలింగానికి అనేక పదార్థాలు సమర్పిస్తారు. వాటిలో పాలు ముఖ్యమైనవి. కొన్ని ప్రాంతాలలో పంచామృతంతో అభిషేకం చేస్తారు. పంచామృతం అంటే పాలు, పెరుగు, తేనె, నెయ్యి, చక్కెర కలిపిన మిశ్రమం. మహాశివరాత్రి పూజలో భక్తి, శ్రద్ధ ముఖ్యమైనవి. శివునికి ప్రీతికరమైన పదార్థాలను సమర్పించి ఆయనను ప్రార్థించడం వల్ల మనోభీష్టాలు నెరవేరుతాయి. రాగి చెంబులో పాలు పోయకూడదనే నియమం గురించి తెలుసుకొని దానికి అనుగుణంగా పూజ చేయడం మంచిది. భక్తితో శివుని పూజించడం వల్ల సకల శుభాలు కలుగుతాయని విశ్వాసం. ఏదైనా సందేహం ఉంటే పూజారులు లేదా పెద్దల సలహా తీసుకోవడం మంచిది. అయితే రాగి చెంబులో పాలు పోసి శివలింగానికి సమర్పించకూడదని శాస్త్రాలు చెబుతున్నాయి.పాలు వస్తువులలోని నెగటివ్ ఎనర్జీని తొలగిస్తాయని నమ్మకం. అలాగే పాలు దాదాపు ప్రతి పూజలోనూ ఉపయోగిస్తారు. పాలు స్వచ్ఛతకు, పవిత్రతకు చిహ్నంగా భావిస్తారు. రాగి ఆరోగ్యానికి కూడా మంచిది. కానీ రాగికి కొన్ని పరిమితులు ఉన్నాయి. కొన్ని పదార్థాలతో రాగి చర్య జరుపుతుంది. పాలు ఏ వస్తువు నుండైనా నెగటివ్ ఎనర్జీని గ్రహిస్తాయి. రాగి చెంబు చుట్టూ ఏదైనా అశుద్ధం ఉంటే రాగి చెంబులో పాలు పోసినప్పుడు ఆ అశుద్ధం పాలతో కలిసిపోతుంది. దీనివల్ల పాలు అపవిత్రమవుతాయి. అలాంటి పాలను శివలింగానికి సమర్పించడం మంచిది కాదు. శివునికి సమర్పించే పాలు స్వచ్ఛంగా, పవిత్రంగా ఉండాలి. అందుకే రాగి చెంబులో పాలు పోసి శివలింగానికి సమర్పించకూడదు. హాశివరాత్రి రోజున శివుడిని భక్తితో పూజించడం వల్ల ఆయన అనుగ్రహం పొందవచ్చు. శివలింగానికి స్వచ్ఛమైన పాలతో అభిషేకం చేయడం ఎంతో పుణ్యప్రదమని భక్తులు విశ్వసిస్తారు. అయితే రాగి చెంబులో పాలు పోసి అభిషేకం చేయకూడదు. వేరే లోహపు పాత్రలో అంటే వెండి లేదా మట్టి పాత్రలో పాలు పోసి శివలింగానికి సమర్పించవచ్చు.

## మొద్దు నిద్రవీడి కృష్ణా జలాల దోపిడీని అడ్డుకోండి

- చేతకాకపోతే చెప్పండి.. మేము చేస్తాం
- బీఆర్ఎస్ పొలాలకు నీళ్లు పారిస్తే.. కాంగ్రెస్ నీల్లు నములుతుంది : - మాజీ మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్,ఫిబ్రవరి20 కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి, ఆంధ్రప్రదేశ్ చేస్తున్న జల దోపిడీని అడ్డుకోవాలి అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు సూచించారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. రేవంత్ సర్కారుకి చేతకాకపోతే మేము వస్తాం.. ఢిల్లీకి పోదాం. ధర్నా చేద్దాం.. పదండి అని హరీశ్‌రావు పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర సాగు, తాగు నీటి ప్రయోజనాలకు తీవ్ర నష్టం జరుగుతుంటే రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోంది. సోయి లేని ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాష్ట్రానికి ఎంత నష్టం జరుగుతుందో అర్థం అవుతోంది. నీళ్ల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నీళ్లు నములుతున్నారు. బీఆర్ఎస్ తెలంగాణ భూములకు నీరు పారిస్తే కాంగ్రెస్ నీళ్లు నములుతోంది. సాగర్ కుడి కాల్వ నుంచి రోజూ పది వేల క్యూసెక్కులు మూడు నెలలుగా పోతున్నా పట్టించుకోవడం లేదు. తాత్కాలిక వాటా అయినా 512 టీఎంసీలకు మించి 657 టీఎంసీలు తీసుకుపోయింది. 25 రోజుల్లోనే 65 టీఎంసీల నీటిని తరలించారు. తెలంగాణ నీటి ప్రయోజనాలు కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టవా? ప్రభుత్వ నిర్లక్ష్యం తెలంగాణకు పెనుశాపంగా మారింది అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. నాగార్జున సాగర్ కేంద్ర బలగాల చేతిలో ఉన్నప్పటికీ కేంద్రం అనుమతి లేకుండా ఏపీ ఇష్టారీతిన నీటిని తరలించుకుపోతోంది. కేంద్రాన్ని అడిగే ధైర్యం లేదు, చంద్రబాబును అడిగే దమ్ము లేదు. ప్రతిపక్షాలను బాగా విమర్శిస్తారు కానీ, కేంద్రాన్ని అడిగే పరిస్థితి లేదు. శ్రీశైలం, సాగర్ నీటిని తరలించుకుపోతుంటే కనీసం స్పందించడం లేదు. 1015 టీఎంసీల నీరు కృష్ణాలో ఈ ఏడాది వచ్చింది. ఏపీకి కేవలం 9 టీఎంసీల హక్కు మాత్రం ఉంది. ఇవాళ కూడా ఏపీకి నీరు తరలిస్తూనే ఉన్నారు. 220 టీఎంసీలు మాత్రమే తెలంగాణ వాడుకుంది. ఇంకా 123 టీఎంసీలు రావాలి. తెలంగాణ ఇప్పటికే నష్టపోయింది. ఇప్పటికైనా కళ్లు తెరవాలి అని హరీశ్‌రావు సూచించారు. యాసంగి పంట కింద ఎన్ని ఎకరాలకు నీరు ఇస్తారో ప్రభుత్వం ప్రకటనలు ఇచ్చింది. ఆరున్నర లక్షల ఎకరాల్లో రైతులు పంటలు ఏసుకున్నారు, సాగర్ ఎడమకాల్వకు ఇంకా నాలుగు తడులు కావాలి.

# వందశాతం పంచాయితీ పన్నుల వసూలు లక్ష్యం

కామారెడ్డి,ఫిబ్రవరి20
కామారెడ్డి జిల్లాలో 100 శాతం ఇంటి పన్నుల వసూళ్లపై యంత్రాంగం దృష్టి సారించింది. నిధులు లేక పంచాయితీలు నీరసించడంతో పాటు, అభివృద్ధి ఆగిపోయింది. జిల్లాలో కచ్చితంగా వందశాతం ఇంటి పన్నులు , ఇతర పన్నులను వసూళ్లు చేస్తాం అని జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్‌రావు అన్నారు. ఇప్పటికే 74 శాతం దాటింది. మిగతా 26 శాతాన్ని మార్చి చివరి వరకు పూర్తి చేస్తామన్నారు. మార్చి మొదటి వారం వరకు పన్నుల వసూళ్లపై సమీక్షించి ఎక్కువగా బకాయిలు ఉన్న పంచాయతీల్లో స్పెషల్ టీమ్స్‌ద్వారా పూర్తి స్థాయిలో కలెక్షన్ చేయిస్తామని అన్నారు. పన్నులు పూర్తి స్థాయిలో కలెక్షన్‌అయితే గ్రామాల్లో పనులు చేపట్టానికి వీలుంటుందని వివరించారు.ఇంటి పన్నులు డ్యూ ఉంటే వారి చేత కట్టిస్తున్నారు. ఈ ఏడాది మార్చి 31కి ఆర్థిక సంవత్సరం ముగింపు ఉన్న దృష్ట్యా అప్పటి లోగా100 శాతం ఇంటి పన్నులు వసూళ్లు చేయటం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఎక్కువగా ఇంటి పన్నులు చెల్లించని గ్రామాలు, మండలాలను గుర్తించి అవసరమైతే స్పెషల్? టీమ్స్? ఏర్పాటు చేయనున్నారు. మార్చి 2వ వారం వరకు అధిక మొత్తంలో కలెక్షన్లు ఉన్న చోట మండల పరిధిలోని పంచాయతీ సెక్రెటరీలు, ఎంపీవోలు టీమ్‌గా వెళ్లి కలెక్షన్ చేస్తారు. పన్నులు చెల్లించటం ద్వారానే గ్రామాల్లో వీధి దీపాలు (స్ట్రీట్? లైట్లు) శానిటేషన్‌ను సక్రమంగా చేపట్టడానికి వీలుంటుందని ప్రజలకు తెలియజేస్తూ పూర్తిస్థాయిలో పన్నులు చేయటానికి కార్యాచరణ రెడీ చేస్తున్నారు. జిల్లాలో 535 గ్రామ పంచాయతీల్లో 2024-25 ఆర్థిక ఏడాదిలో ఇంటి పన్నులు చెల్లించాల్సింది రూ. 7.97 కోట్లు కాగా.. ఇప్పటి వరకు రూ. 6. 17 లక్షలు మాత్రమే వసూల్ అయ్యాయి. నాన్ ట్యాక్స్‌ల కింద రూ. 2.71 కోట్లకు రూ. 2 కోట్లు వచ్చాయి. ఇంటి పన్నులు, ఇతర ట్యాక్స్‌లు కలిపి ఇప్పటి వరకు మొత్తం రూ. 8 .19 కోట్లు కలెక్ట్ అయ్యాయి. ఆర్థిక ఏడాది మరో 45 రోజులే మిగిలి ఉండటంతో మిగతా ట్యాక్స్ వసూలుకు చర్యలు తీసుకుంటున్నారు. అవసరమైతే స్పెషల్‌టీమ్స్‌ఏర్పాటు చేసి 100 శాతం పన్నులు వసూళ్లు చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. గ్రామాల్లో వీధి దీపాల నిర్వహణ, శానిటేషన్ కార్మికుల జీతాలు, ఇతర స్టాఫ్? జీతాలు, బ్లీచింగ్, ఆఫీసు నిర్వహణ, బోర్ మోటార్ల నిర్వహణ ఇంటి పన్నులపై ఆధారపడి ఉంటాయి. ఇంటి పన్నులు, నీటి కుళాయి బిల్లులు, నాన్ ట్యాక్స్‌ల లాంటి పన్నుల ద్వారానే పంచాయతీకి ఆదాయం వస్తుంటుంది. ఈ పన్నులు పూర్తి స్థాయిలో కలెక్షన్ అయితేనే స్థానికంగా ఇబ్బందులు లేకుండా పాలన అందించటానికి వీలుంటుంది. పంచాయతీల్లో వసూళ్లు అయ్యే వివిధ రకాల పన్నులపై ఎప్పటికప్పుడు సంబంధిత బ్యాంక్ అకౌంట్లలో జమ చేసి ట్రెజరీ ద్వారా ఖర్చు చేస్తున్నారు. గతంలో ఏండ్ల తరబడి ఇంటి పన్నులు బకాయిలు ఉండేవి. కానీ పంచాయతీలకు సెక్రటరీల నియామకం తర్వాత అన్ని పంచాయతీల్లో 100 శాతం పన్నులు వసూళ్లు చేయాలని జిల్లా అధికారులు లక్ష్యంగా పెట్టారు. ప్రతినెలా మండలాల వారీగా పన్నుల వసూళ్లపై రివ్యూ చేస్తు న్నారు. వివిధ ధ్రువీకరణ పత్రాలు పంచాయతీ నుంచి జారీ చేసేటప్పుడు సంబంధిత ఇంటి యజమాని పన్నులు పెండింగ్ లో లేకుండా చూస్తున్నారు.

## ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్‌గా విజేందర్ గుప్తా

న్యూఢిల్లీ,ఫిబ్రవరి20 దేశ రాజధాని దిల్లీలో భాజపా ప్రభుత్వం కొలువుదీరగా, అసెంబ్లీ స్పీకర్‌గా రోహిణి నియోజకవర్గం నుంచి గెలిచిన విజేందర్ గుప్తా ను పార్టీ ఎంపిక చేసింది. దిల్లీ అసెంబ్లీ స్పీకర్‌గా పార్టీ తనను ఎంపిక చేయడంపై విజేందర్ గుప్తా హర్షం వ్యక్తంచేశారు. ఈనేపథ్యంలో ఆయనకు సంబంధించిన ఓ ఆసక్తికర విషయం వెలుగులోకి వచ్చింది. దాదాపు 10 ఏళ్ల క్రితం అసెంబ్లీ నుంచి ఆయన బహిష్కరణకు గురయ్యారు. తాజాగా ఆయన అదే సభకు స్పీకర్‌గా ఎంపిక కావడం గమనార్హం.2015లో దిల్లీ అసెంబ్లీలో ఆప్ ఎమ్మెల్యే ఆల్కాలంబాపై మరో ఎమ్మెల్యే ఓపీ శర్మ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. దీంతో సభలో ఒక్కసారిగా ఆందోళనలు చెలరేగాయి. ఇందులో పాల్గొన్న భాజపా ఎమ్మెల్యే అయిన విజేందర్ గుప్తాను అప్పటి స్పీకర్ ఆరోజు సాయంత్రం 4 గంటల వరకు సభ నుంచి బహిష్కరించారు. అయితే బయటకు వెళ్లేందుకు ఆయన నిరాకరించడంతో.. మార్షల్స్ గుప్తాను భుజాలపై ఎత్తుకొని అసెంబ్లీ నుంచి బయటకు తీసుకెళ్లారు. తాజాగా దీనికి సంబంధించిన ఫొటోలు వైరల్ అయ్యాయి. ఇదిలాఉంటే.. రామ్‌లీలా మైదానంలో గురువారం వేల మంది ప్రజల సమక్షంలో దిల్లీ సీఎంగా రేఖా గుప్తా ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తోపాటు ఎన్డీయే నేతలు, పలువురు కేంద్ర మంత్రులు, ఎంపీలు హాజరయ్యారు. భాజపా పాలిస్తున్న 14 రాష్ట్రాల్లో ఎక్కడా మహిళా ముఖ్యమంత్రి లేకపోవడంతో పార్టీ అధిష్ఠానం రేఖాగుప్తా వైపు మొగ్గు చూపినట్లు తెలుస్తోంది.

## లోక్పాల్ ఉత్తర్వులపై సుప్రీం స్టే



న్యూఢిల్లీ,ఫిబ్రవరి20 హైకోర్టు న్యాయమూర్తులను విచారించే అధికారం తమకు ఉందంటూ లోక్‌పాల్ ఇచ్చిన ఉత్తర్వులపై గురువారం సుప్రీంకోర్టు స్టే విధించింది. ఈ ఉత్తర్వులు న్యాయవ్యవస్థను భంగపరిచేవిధంగా ఉన్నాయని పేర్కొంది. కేంద్రానికి, లోక్‌పాల్ కార్యాలయానికి, ఫిర్యాదుదారునికి నోటీసులిచ్చింది.÷ూష్ట్రంలోని అదనపు జిల్లా జడ్జిని, అదే హైకోర్టు జడ్జిని ఒక ప్రైవేట్ కంపెనీ ఫిర్యాదుదారుపై దాఖలైన ఫిర్యాదును ఆ కంపెనీకి అనుకూలంగా మార్చేలా ప్రభావితం చేశారని హైకోర్టు సిట్టింగ్ అదనపు జడ్జిపై రెండు ఫిర్యాదులు దాఖలయ్యాయి.

ఈ ఫిర్యాదులపై హైకోర్టు న్యాయమూర్తులను విచారించే అధికారం తమకు ఉందంటూ లోక్‌పాల్ ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో పేరున్న హైకోర్టు జడ్జి బార్‌లో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్న సమయంలో ప్రైవేట్ కంపెనీ ఫిర్యాదుదారుగా ఉన్నట్లు ఆరోపణలు వచ్చాయి.ఈ రెండు ఫిర్యాదులలో రిజిస్ట్రీలో నమోదైన వివరాలు, సంబంధిత మెటీరియల్‌ను పరిశీలన కోసం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి పంపాలని లోక్‌పాల్ ఉత్తర్వులు జారీ చేసింది.

## సామాజిక కార్యకర్త రాజలింగమూర్తి హత్య కేసుపై ప్రభుత్వ కీలక నిర్ణయం

హైదరాబాద్,ఫిబ్రవరి20 జయశంకర్ భూపాలపల్లిలో సామాజిక కార్యకర్త రాజలింగమూర్తి హత్య తీవ్ర కలకలం రేపుతోంది. లింగమూర్తి హత్య ఘటనను తెలంగాణ ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. ఈ హత్యపై సీబీసీఐడీ ఎంక్వైరీ వేయాలని నిర్ణయించింది. మేడిగడ్డ అవినీతిపై పోరాడుతున్నందుకే లింగమూర్తిని హత్య చేసారని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. మరోవైపు మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, ఆయన అనుచరులే రాజలింగమూర్తిని చంపారని మృతుడి భార్య,

## మహమ్మద్ ఆలీ ని మర్యాద పూర్వకంగా కలిసిన - పనస లింగస్వామి గౌడ్



చండూర్ ఫిబ్రవరి 20 (సూర్య టుడే):
హైదరాబాద్ గురువారం రోజు మాజీ ఉప ముఖ్యమంత్రి ఎమ్మెల్సీ మహమ్మద్ ఆలీ ని బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు పనస లింగస్వామి గౌడ్ తెలంగాణా భవన్ లో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.

## శివ స్వాములకు అన్న ప్రసాదం(23 వ రోజు)



షాద్ నగర్ సూర్య టుడే న్యూస్ ప్రతినిధి (ఫిబ్రవరి 20): శివరాత్రిపండుగపురస్కరించుకొని (మధులాపురం) నంద్యాల పుల్లారెడ్డి పుష్పలత (అనిత) దంపతులు షాద్ నగర్.వారు శివ స్వాములకు అన్న ప్రసాదం శ్రీ శ్రీ శ్రీ బంగారు మైసమ్మ తల్లి దేవాలయం బైపాస్ రోడ్ షాద్ నగర్ గుడిలో శివ స్వాములకు అన్నప్రసాదం పూజా కార్యక్రమాలు నిర్వహించినా రు. వారు మాట్లాడుతూ.. శివరాత్రి పండుగ సందర్భంగా శివ స్వాములకు అన్న ప్రసాదం చేయడం మా అదృష్టం అని అన్నారు. ఈ కార్యక్రమంలో శివ స్వాములు భక్తులు పాల్గొన్నారు.

## దేవి రెడ్డి సతీష్ రెడ్డి పై సోషల్ మీడియాలో వచ్చిన వార్తలను ఖండించిన మహమ్మద్ అబ్బాస్



చండూర్ ఫిబ్రవరి 20 (సూర్య టుడే): దేవి రెడ్డి సతీష్ మీద సోషల్ మీడియాలో వస్తున్నావంటి వార్తలను ఖండించిన గట్టుప్పల మండల కాంగ్రెస్ పార్టీ మాజీ సేవాదళ్ అధ్యక్షుడు మహమ్మద్ అబ్బాస్ మాట్లాడుతూ కొంత మంది కావాలనే తప్పుడు ప్రచారం సోషల్ మీడియాలలో బురదజల్లే ప్రయత్నం దేవి రెడ్డి సతీష్ రెడ్డి పైన చేస్తున్నారు. ఎమ్మెల్యేకి రాముడికీ హనుమం తునిల ఒక సేవకుడిలా ఉంటున్న అతన్ని కావాలని కుట్ర పూర్వకంగా వస్తున్న వార్తలని మునుగోడు లో శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి తట్టుకోలేక రాజగోపాల్ రెడ్డి పిఏ అయినటువంటి సతీష్ రెడ్డి ని టార్గెట్ చేస్తూ సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం తప్పు ఇందులో వాస్తవం లేదు, అన్ని అవాస్తవాలు అని మొహమ్మద్ అబ్బాస్ ఖండించడం జరిగింది.

## సంపాదకీయం

# సౌర విద్యుత్ పెరిగితేనే సమస్యకు పరిష్కారం !

మార్చి రాకముందే రాష్ట్రంలో ఎండలు దంచికొడ్తున్నాయి. ఇటు గృహవినియోగంతో పాటు వ్యవసాయం, పరిశ్రమలకు విద్యుత్ వినియోగం క్రమంగా పెరుగుతున్నది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఈ ఎండాకాలం క రెంట్ వినియోగం పెరగగలదని అంచనాలు ఉన్నాయి. అయితే డిమాండ్‌కు తగ్గట్లుగా ఉత్పత్తి సామర్థ్యం ఇంకా పెరగలేదు. రెండు రాష్ట్రాల్లోనూ పవర్ ప్రాజెక్టులు అందుబాటులోకి రావాల్సి ఉంది. పిఎం సూర్య ఘర్ యోజనకింద ఇప్పుడిప్పుడే ప్రతి ఒక్కరూ సౌర విద్యుత్ కోసం దరఖాస్తులు చేస్తున్నారు. ప్రభుత్వాలు కూడా పెద్ద ఎత్తున సౌర విద్యుత్ ప్రోత్సహిస్తే పెట్టుబడి తగ్గడంతో పాటు, ఉత్పత్తి పెరిగి, గ్రామాలకు రక్షగా ఉంటుంది. అయితే ఈ పథకంపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన రావాల్సి ఉంది. అలాగే పెద్దపెద్ద కమ్యూనిటీలు సౌర విద్యుత్ ఫలకాలు వాడకాన్ని తప్పనిసరి చేయాల్సి ఉంది. అలాగే ఉచిత విద్యుత్ కారణంగా వ్యవసాయ విద్యుత్ డిమాండ్ కూడా పెరుగుతోంది. వ్యవసాయ విద్యతు÷–÷–పై అజమాయిషీ, ఆడట్ లేకపోవడంతో అక్కడ ఎంత ఖర్చు చేస్తున్నారన్న దానికి సమాధానం లేదు. ఎపిలో స్మార్ట్ మీటర్లు పెట్టి విద్యుత్ వినియోగం అంచనా వేయాలన్న ప్రయత్నాలపై తీవ్ర వ్యతిరేకత వచ్చింది. దీంతో ఇప్పుడు స్మార్ట్ మీటర్ల ప్రతిపాదన వెనక్కి పోయింది. ఇకపోతే వ్యవసాయ విద్యుత్ ఇతర రంగాలకు వినియోగి స్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఎవరికి ఎంత పొలం ఉంది..ఏయే పంటలు పండిస్తున్నారన్న ఆడిట్ కూడా జరగడం లేదు. పంటలకు అనుగుణంగా విద్యుత్ వాడకం ఎంత జరిగిందన్న దానికి లెక్కలు లేవు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఇదే సమస్య ఉంది. ఇకపోతే ఇప్పటికే వరుసగా కోతలు అవస్థలు పెడుతున్నాయి. అప్రకటిత కరెంట్ కోతలు చికాకు కలిగిస్తున్నాయి. తెలంగాణలో అప్రకటిత కోతలు నడుస్తున్నాయి. ఎప్పుడు సడన్‌గా కరెంట్ పోతుందో తెలియడం లేదు. కరెంట్ వినియోగంలో ముందున్న తెలంగాణ రాష్ట్రం.. ఉత్పత్తిలో మాత్రం వెనుకబడిపోయింది. దీంతో బయట ఎక్కువ రేటు పెట్టి కరెంట్ కొనాల్సిన పరిస్థితి నెలకొంది. గత పదేండ్లలో విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుకోకపోవడం వల్లే ఈ సమస్య తలెత్తిందని నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ప్రతిరోజు సగటున 300 మిలియన్ యూనిట్ల విద్యుత్ అవసరం పడుతుండగా, అందులో మన దగ్గర ఉత్పత్తి అయ్యేది115 మిలియన్ యూనిట్లు మాత్రమేనని తెలుస్తోంది. మిగిలిన 185 మిలియన్ యూనిట్లు అంటే 60 శాతానికి పైగా ఇతర రాష్ట్రాలు, పవర్ ఎక్ఛ్సేంజ్‌ల నుంచి కొనాల్సి వస్తున్నది. విద్యుత్ డిమాండ్ పెద్దగా లేని సమయాల్లో యూనిట్‌కు రూ.2.50 రేటుతో కరెంట్ దొరుకుతున్నప్పటికీ.. డిమాండ్ పీక్స్‌కు చేరే మార్చి, ఏప్రిల్, మే నెలల్లో యూనిట్‌కు రూ.10 నుంచి రూ.20 దాకా పెట్టి కొనాల్సి వస్తున్నది. దీని వల్ల ఈ మూడు నెలల కాలంలో మన విద్యుత్ పంపిణీ సంస్థలపై, తద్వారా రాష్ట్రంపై రూ.3వేల కోట్లకుపైగా అదనపు భారం పడనుంది. గతేడాది మార్చి 8న అత్యధికంగా 15,623 మెగావాట్ల డిమాండ్?నమోదు కాగా, ఈసారి ఫిబ్రవరి10వ తేదీనే 15,998 మెగావాట్ల డిమాండ్ తో గత రికార్డులన్నీ తుడిచిపెట్టుకుపోయాయి. ఈసారి యాసంగి సాగు విపరీతంగా పెరగడంతో మార్చి, ఏప్రిల్, మే నెలల్లో డిమాండ్ 17వేల మెగావాట్లకు చేరుకుంటుందని విద్యుత్ శాఖ అంచనా వేస్తున్నది. కొద్ది రోజులుగా రాష్ట్రంలో 300 మిలియన్‌యూనిట్ల దాకా వినియోగం జరుగుతుండగా, అందులో మన దగ్గర ఉత్పత్తి అయ్యేది కేవలం 115 మిలియన్ యూనిట్లు మాత్రమే. తెలంగాణ జెన్‌కో విద్యుత్‌కేంద్రాల నుంచి 82ఎంయూలు, సింగరేణి నుంచి 27ఎంయూలు, హైడల్ ద్వారా8 ఎంయూలకు అటు ఇటుగా ఉత్పత్తి జరుగుతున్నది. దీంతో సెంట్రల్ జనరేటింగ్ స్టేషన్ సహా వివిధ పవర్ ఎక్ఛ్సేంజీల నుంచి సుమారు 185 ఎంయూల దాకా కొనాల్సి వస్తున్నది. తెలంగాణ ఏర్పడే నాటికి జెన్‌కో విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 5,405 మెగావాట్లు ఉండగా, ప్రస్తుతం 7,285 మెగావాట్లకు చేరింది. అంటే గడిచిన పదేండ్లలో జెన్‌కో సామర్థ్యం కేవలం 1,880 మెగావాట్లు మాత్రమే పెరిగింది. తెలంగాణ వచ్చాక 1,080 మెగావాట్ల కెపాసిటీతో భద్రాద్రి థర్మల్ ప్లాంట్, 4వేల మెగావాట్ల సామర్థ్యంతో యాదాద్రి పవర్ ఎ÷–లాంట్ల నిర్మాణాన్ని అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టింది. వీటిలో ప్రస్తుతం భద్రాద్రిలోని1,080 మెగావాట్ల థర్మల్ ప్లాంట్?తో పాటు యాదాద్రిలోని 5 యూనిట్లలో 800 మెగావాట్ల ఒక యూనిట్ మాత్రమే పూర్తయింది. దీంతో కొత్తగా కేవలం1,880 మెగావాట్ల పవర్ అందుబాటు లోకి వచ్చింది.ప్రస్తుతం జెన్‌కో సామర్థ్యం 7,285 మెగావాట్లు కాగా.. డిమాండ్ మాత్రం 15వేల మెగావాట్లను దాటుతుండడంతో బయట కొనుగోలు చేయక తప్పడం లేదు. గత డిసెంబర్, జనవరి నెలల్లో ఒక్కో యూనిట్‌కు సరాసరి రూ.2.69 నుంచి రూ.2.89 మధ్య పవర్ ఎక్ఛ్సేంజీల నుంచి టీజీ ట్రాన్స్‌కో కరెంట్ కొనుగోలు చేసింది. ఇలా డిమాండ్ పెద్దగా లేనప్పుడు యూనిట్‌కు సగటున రూ.2.50కు దొరికే కరెంట్.. డిమాండ్ ఎక్కువగా ఉండే రాబోయే మూడు నెలల్లో యూనిట్ రేటు రూ.10 నుంచి రూ.20 దాకా చేరవచ్చని ట్రాన్స్‌కో అధికారులు అంటున్నారు. ప్రస్తుతం ఇండియన్ ఎనర్జీ ఎక్ఛ్సేంజ్ ద్వారా దక్షిణాది రాష్ట్రాల్లో అమ్ముతున్న కరెంట్‌లో 90 శాతానికి పైగా తెలంగాణే కొంటున్నది. ఎండాకాలం మొదలై మిగతా రాష్ట్రాలు కూడా పోటీ పడితే పవర్‌ఎక్ఛ్సేంజీలో ధరలు ఒక్కసారిగా పెరిగే అవకాశం ఉంది. ఆయా నెలల్లో విద్యుత్ కొనుగోళ్లపై ఏకంగా ప్రతినెలా రూ.వెయ్యి కోట్ల చొప్పున రూ.3వేల కోట్ల అదనపు భారం పడుతుందని అధికారులు చెప్తున్నారు. ఈ క్రమంలో సౌర విదయుత్ ఉత్పత్తిపై దృష్టి సారించాల్సి ఉందని నిపుణులు చెబుతున్నారు. సౌర విద్యుత్ ఉత్పత్తితో గ్రీన్ ఎనర్జీకి అవకాశాలు ఉన్నాయి. ఇటీవల ఎపి సిఎం చంద్రబాబు నాయుడు గ్రీన్ ఎనర్జీపై ఫోకస్ పెట్టారు. దీనిని పెంచుకోగలిగితే విద్యుత్ రంగం స్వయం సమృద్ది సాధించగలదు.

# పత్తి రైతులను నిండా ముంచిన అధికారులు


- టిఆర్ఎస్ పత్రాలతో బురిడీ కొట్టించిన సెక్రటరీలు
- ఏడుగురి సస్పెన్షన్‌తో బయటపడ్డ వైనం
- వ్యవహారంపై లోతుగా దర్యాప్తు చేస్తున్న అధికారులు



హైదరాబాద్,ఫిబ్రవరి20: పంట ఏదైనా రైతులు చిత్తవుతున్నారు. పంటలు దండిగి పండించినా గిట్టుబాటు ధరలు లేకపోవడం, మోసపోవడం ఏటా షరామామూలుగా మారింది. ప్రధానంగా మార్కెట్ కమిటీలు, ఉత్సవ విగ్రహాల్లా మారాయి. రైతుల ప్రయోజనాలను కాపాడాల్సిన మార్కెటింగ్ అధికారులు, దళారులతో కుమ్మక్కవుతున్నారు. లేని రైతుల పేరుతో టెంపరరీ రిజిస్ట్రేషన్ పత్రాలు సృష్టించి కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) అధికారులనే బురిడీ కొట్టిస్తున్నారు. రైతుల వద్ద తక్కువ ధరకు పత్తిని కొని ఎక్కువ రేటుకు అమ్ముకొని కోట్లు వెనకేసుకున్నారు. ఈ క్రమంలో మార్కెట్ కమిటీ సెక్రటరీలకు భారీ మొత్తంలో ముట్టజెప్పారు. కొందరు సీసీఐ అధికారులు, రైతుసంఘాల నుంచి ఫిర్యాదులు రావడంతో ఉన్నతాధికారులు ఎంక్వైరీ చేయగా, అక్రమాలు బయటపడ్డాయి. దీంతో ఏడుగురు మార్కెట్ సెక్రటరీలను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ కావడం రెండు శాఖల్లో సంచలనం సృష్టించింది. టీఆర్ పత్రాలు చేతిలో ఉండడంతో మార్కెట్ కార్యదర్శులు, దళారులతో కలిసి అక్రమాలకు తెరలేపారు. పత్తి రైతుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొన్న దళారులు పత్తి క్వాలిటీ లేదని, గింజ పొడవు లేదని, మాయిశ్చర్ రావడం లేదని రకరకాల సాకులు చెప్పి క్వింటాల్ రూ.5 వేలు, ఆలోపే కొని సీసీఐకి రూ.7,121 చొప్పున అమ్ముకున్నారు. ఈక్రమంలో ఒక్కో క్వింటాల్‌కు రూ.2 వేల చొప్పున కోట్లు వెనకేసుకొని.. మార్కెట్ కార్యదర్శులకు కమిషన్ కింద లక్షల్లో ముట్టజెప్పారు. టీఆర్ పత్రాలపై పదే పదే అవే పట్టాదారు పాస్‌బుక్ నంబర్లు వేస్తే దొరికి పోయే ప్రమాదం ఉండడంతో ఏజెన్సీలోని పోడు, పట్టాబుక్‌లు లేని ఇతర భూముల్లో పత్తి పండించినట్టు చూపిస్తూ.. దందా కొనసాగించారు. ముఖ్యంగా ఏజెన్సీ భూములు ఎక్కువగా ఉన్న ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్కెట్ల పరిధిలో ఈ తరహా అక్రమాలు ఎక్కువగా జరిగినట్టు మార్కెటింగ్?శాఖ అధికారులు గుర్తించారు. రైతులు సీసీఐ ఏర్పాటుచేసిన కేంద్రాల్లో పత్తిని విక్రయించాలం టే ముందుగా ఆయా మండలాల్లోని వ్యవసాయ అధికారుల వద్ద తమ పేర్లను నమోదు చేసుకోవాలి. ఇందుకు పట్టా పాస్‌బుక్, ఆధార్ కార్డు వెంట తీసుకెళ్లి.. తాను ఈ సీజన్‌లో ఎన్ని ఎకరాల్లో పత్తి సాగుచేస్తున్నది, ఎంత దిగుబడి వస్తున్నది వివరించాలి. దీనిని ధ్రువీకరించుకున్నాక సంబంధిత ఏఈవో రిజిస్ట్రేషన్ చేసుకుంటారు. అనంతరం సీసీఐ కేంద్రాల్లో పత్తిని అమ్ముకునే ముందు సంబంధిత ఏఈవో దగ్గరికి వెళ్తే రిజిస్ట్రేషన్? పత్రాలను ఇస్తారు. వాటిని మార్కెట్‌కు తెస్తేనే సీసీఐ అధికారులు కొనుగోలు చేస్తారు. కానీ ఈ విషయం తెలియని రైతులు నేరుగా సీసీఐ కేంద్రాలకు పత్తిని తీసుకొస్తున్నారు. ఇలాంటి వారు వేల మంది ఉండడంతో వీరికి టెంపరరీ రిజిస్ట్రేషన్( పత్రాలు జారీ చేసే అధికారాన్ని మార్కెట్ సెక్రటరీలకు మార్కెటింగ్‌శాఖ అప్పగించింది. ఇది దళారులకు వరంగా మారింది. టీఆర్ అక్రమాలపై సీసీఐ అధికారులతోపాటు కొందరు రైతు సంఘాల నేతలు ఫిర్యాదు చేయడంతో మార్కెటింగ్‌శాఖ ఉన్నతాధికారులు ఇటీవల ఆదిలాబాద్, చెన్నూర్, పెద్దపల్లి, వరంగల్, జనగామ, భద్రాచలం, సిద్దిపేట జిల్లాల్లో విచారణ చేశారు. ఆయా చోట్ల సీసీఐ కొనుగోళ్ల కోసం జారీ చేసిన టెంపరరీ రిజిస్ట్రేషన్‌లో తేడాలను గుర్తించి నివేదిక పంపించారు. దీంతో ఆయా జిల్లాల్లో సెక్రటీరీలపై వేటు పడింది. ఆఫీసర్ల పాత్రపైనా ఆ శాఖ ఉన్నతాధికారులకు లేఖ రాసినట్టు తెలిసింది. మార్కెటింగ్‌శాఖ అధికారులు ఇచ్చిన ఆధారాలతో ఆయా చోట్ల పలువురు ఏఈవోలపైనా వేటు పడవచ్చనే చర్చ జరుగుతున్నది.

# విద్యార్థి దశ నుంచే ఎబివిపిలో చురుకుగా రేఖాగుప్తా

**- రెండుసార్లు ఓడినా..మూడోసారి గెలుపు..సిఎంగా ఛాన్స్**
**-అఫిడవిట్‌లో స్థిరచరాస్థులు 5కోట్లుగా చూపిన రేఖాగుప్తా**



న్యూఢిల్లీ,ఫిబ్రవరి20ం షాలిమర్ బాగ్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన రేఖా గుప్తా ఢిల్లీ ముఖ్యమంత్రిగా ప్రమాణం చేశారు. తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన రేఖా గుప్తాకు ఢిల్లీ సీఎం సీటు దక్కడంతో ఆమెకు బీజేపీ అధిష్టానం ప్రాధాన్యం ఇవ్వడంలో అనేక కారణాలు ఉన్నాయి. ఆమె విద్యార్థి దశ నుంచే ఎబివిపిలో చురుకుగా ఉండడం కూడా కారణం. అలాగే ఎన్నికల అఫిడవిట్‌లో రేఖా గుప్తా ప్రస్తావించిన అంశాలు ప్రస్తుతం నెట్టింట చర్చనీయాంశంగా మారాయి. 2023–24 ఆర్థిక సంవత్సరంలో రేఖా గుప్తా చేతిలో నగదు 6 లక్షల 92 వేల 50 రూపాయలుగా ప్రకటించారు. ఆమె భర్త మనీష్ గుప్తా చేతిలో నగదు 97 లక్షల 33 వేల 570 రూపాయలు. ఆమె పేరు మీద ఉన్న స్థిరాస్తులు 2 కోట్ల 3 లక్షలు. చరాస్తులు కోటీ 25 లక్షలు. రేఖా గుప్తా భర్త మనీష్ గుప్తా స్థిరాస్తులు కోటీ 14 లక్షలు. చరాస్తులు 30 లక్షలు. మొత్తంగా తన కుటుంబ స్థిరాస్తి, చరాస్తుల విలువ రూ.5 కోట్ల 3 లక్షలుగా ఢిల్లీకి కాబోయే ముఖ్యమంత్రి రేఖా గుప్తా ప్రకటించారు. రేఖా గుప్తా వృత్తిరీత్యా అడ్వకెట్. ఆమె భర్త మనీష్ గుప్తాకు కూడా సంఘంలో పేరుప్రతిష్టలు, పరపతి ఉన్నాయి. మనీష్ గుప్తా కోటక్ లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెన్సీ అసోసియేట్.. దీంతో పాటు ఆయనకు వ్యాపార సంస్థలు కూడా ఉన్నాయి. రేఖా గుప్తాకు ఇద్దరు సంతానం. కొడుకు పేరు నికుంజ్ గుప్తా. ప్రస్తుతం చదువుకుంటున్నాడు. కూతురి పేరు హర్షితా గుప్తా. తండ్రి వ్యాపారాల్లో కీలక పాత్ర పోషిస్తోంది. రేఖా గుప్తా హర్యానాలోని జింద్ జిల్లాలోని నందగఢ్ గ్రామంలో 1974 జూలై 19 జన్మించారు. ఆమె తండ్రి బ్యాంకు అధికారిగా పనిచేశారు. రేఖా గుప్తా రెండేండ్ల వయసు ఉండగా 1976లో వారి కుటుంబం ఢిల్లీకి వలస వచ్చింది. ఢిల్లీ యూనివర్సిటీలో చదివేటప్పుడే రేఖా గుప్తా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్‌లో చేరారు. 2004 నుంచి 2006 వరకు భారతీయ జనతా యువ మోర్చా లో చేరి ఢిల్లీ యూనిట్‌లో కార్యదర్శిగా పనిచేసి జాతీయ కార్యదర్శిగా నియమితులయ్యారు. 2007లో కౌన్సిలర్‌గా ఎన్నికయ్యారు. 2009 వరకు ఎమ్‌సీడీలో మహిళా సంక్షేమం, శిశు అభివృద్ధి కమిటీ అధ్యక్షురాలిగా పనిచేశారు. ఢిల్లీ బీజేపీ మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి, పార్టీ జాతీయ కార్యస్వాహక సభ్యురాలు సహా అనేక కీలక పదవులను నిర్వహించారు. 2015, 2020లో ఢిల్లీ ఎన్నికలలో షాలిమార్ బాగ్ స్థానానికి పోటీ చేశారు. కానీ రెండు సార్లు ఆప్ అభ్యర్థి బందన కుమారి చేతిలో ఓడిపోయారు. ఇటీవల జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లోనూ మళ్లీ షాలిమార్ బాగ్ నుంచి పోటీ చేశారు. ఆప్ అభ్యర్థి బందన కుమారిని 29 వేల ఓట్ల తేడాతో ఓడించి తొలిసారి ఎమ్మెల్యేగా గెలుపొందారు.

# ఉపాధిహామీ పనుల్లో నిర్లక్ష్యం


విజయవాడ,ఫిబ్రవరి20:మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలుకు సంబంధించి విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శించిన వీరుళ్లపాడు మండలం, గూడెం మాధవరం ఫీల్డ్ అసిస్టెంట్ మన్నే సుధీర్ సస్పెన్షన్‌కు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశాలిచ్చారు. గ్రామంలో వేతనదారులకు పనులు కల్పించడంలోనూ సగటు వేతనం విషయంలో జిల్లాలోనే అట్టడుగు స్థానంలో నిలిచినందున చర్యలు తీసుకున్నారు. అలాగే ఉన్నతాధికారుల అనుమతి లేకుండా విధులకు, సమావేశాలకు హాజరుకానందున క్రమశిక్షణా చర్యల్లో భాగంగా సస్పెన్షన్ ఆదేశాలిచ్చారు. ఈ విషయమై సుధీర్‌కు నోటీసులు కూడా జారీఅయ్యాయి. ఇదిలావుంటే జిల్లాలో క్షయను పూర్తిస్థాయిలో నిర్మూలించేందుకు కలిసికట్టుగా అడుగేయాల్సిన అవసరముందని.. ఈ దిశగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.ఎన్‌టీఈపీ కింద చేపడుతున్న టీబీ నియంత్రణ కార్యక్రమాలు,

2018లో ఏర్పడిన జిల్లాస్థాయి టీబీ ఫోరం కమిటీ ఏడాదికి రెండుసార్లు సమావేశ మవుతోందని.. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను పకడ్బందీగా అమలుచేస్తున్నట్లు వివరించారు. జిల్లాలో 10 టీబీ యూనిట్ల ద్వారా ఎన్‌టీఈపీ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. క్షయను తొలిదశలోనే గుర్తించడం వల్ల మెరుగైన వైద్యం అందించేందుకు వీలుంటుందని, ఈ నేపథ్యంలో స్ర్కీనింగ్‌కు చర్యలు తీసుకోవడంతో పాటు వ్యాధి ఒకరినుంచి మరొకరికి వ్యాపించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలన్నారు. టీబీ ఛాంపియన్ల సహకారంతోనూ అవగాహన కార్యక్ర ్మాలు చేపట్టాలన్నారు. రోగికి చికిత్స సమయంలో నిక్షయ్ పోషణ్ యోజన ద్వారా ప్రతినెలా రూ. వెయ్యి డీబీటీ ద్వారా అందించడం జరుగుతోందని.. ఇలాంటి ప్రభుత్వ మద్దతుతో పాటు మిగిలిన వారుకూడా నిక్షయ్ మిత్రలుగా ముందుకొచ్చి రోగులకు పోషకాహార బాస్కెట్లు అందించడంలో భాగస్వాములు కావాలని కోరారు. ఇప్పటికే పలు స్వచ్ఛంద సంస్థలు, కంపెనీలు ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నాయన్నారు.




## గూగుల్ పేలో కూడా బాదుడు

### మొదలు.. ఈ చెల్లింపులకు





మీరు గూగుల్ పే ఉపయోగిస్తున్నారా. అయితే ఈ వార్త మీ కోసమే. ఎందుకంటే పలు రకాల సేవల విషయంలో జీ పే కూడా ఛార్జీలను వసూలు చేస్తుంది. తాజాగా పలు లావాదేవీల విషయంలో 0.5 నుంచి 1 శాతం వరకు రుసుం విధించారు. ఆ వివరాలేంటో ఇక్కడ చూద్దాం.

గూగుల్ పే యూజర్లకు అలర్ట్. ఎందుకంటే ఇప్పుడు జీ పే కూడా పలు రకాల బిల్స్ చెల్లింపుల సమయంలో ఛార్జీలు వసూలు చేస్తుంది. ఇప్పటికే ఫోన్ పే కూడా రీఛార్జ్ సహా పలు చెల్లింపులకు ఛార్జీలను వసూలు చేస్తుండగా.. ఈ క్రమంలో గూగుల్ పే కూడా అదే బాటలోకి వచ్చింది. దీంతో ఇప్పుడు మీరు కరెంట్ లేదా గ్యాస్ సిలిండర్ బిల్స్ వంటివి చెల్లింపు చేయాలంటే ఛార్జీలు చెల్లించాలి. డెబిట్, క్రెడిట్ కార్డుల ద్వారా చేసే చెల్లింపులపై ఈ ఛార్జీలు వర్తిస్తాయి. ఈ క్రమంలో మీరు చేసే చెల్లింపులకు 0.5% నుంచి 1% వరకు ఛార్జీలను వసూలు చేస్తున్నారు. ఇది కాకుండా కూడా చెల్లించాల్సి ఉంటుంది.ఈ క్రమంలోనే గూగుల్ పే వినియోగదారులు ఇటీవల క్రెడిట్ కార్డు ఉపయోగించి విద్యుత్ బిల్లులు చెల్లించిన క్రమంలో రూ. 15 సౌలభ్య రుసుమును చెల్లించాల్సి వచ్చిందని ఓ వ్యక్తి పేర్కొన్నారు. ఈ రికవరీని %+శీశీస్త్రశీవ ్రుఖఎ% ప్రాసెసింగ్ ఫీజుగా అభివర్ణించిందని చెబుతున్నారు. ఇందులో జీఎస్టీ కూడా ఉంది. ఇది తెలిసిన నెటిజన్లు ఏకంగా 15 రూపాయల ఛార్జ్ ఏంటని ప్రశ్నిస్తున్నారు. మొదట ఉచితంగా వినియోగించుకోవచ్చని ప్రకటించిన ఈ సంస్థ, క్రమంగా ప్రజలకు అలవాటుగా మారిన తర్వాత ఫీజులు వసూలు చేస్తుందని పలువురు యూజర్లు వ్యాఖ్యానిస్తున్నారు.అయితే గూగుల్ పే ఈ ఛార్జీలకు సంబంధించి ఎలాంటి సమాచారం వెల్లడించలేదు. డబ్బు బదిలీ, మెట్రో కార్డ్ రీఛార్జ్, బీమా ప్రీమియం, రైల్వే టిక్కెట్లు, విమాన టిక్కెట్ల వంటి ఇతర సేవలకు %+శీశీస్త్రశీవ ్రుఖఎ, ఖా×% ఎలాంటి ఛార్జీలు వసూలు చేయడం లేదని తెలుస్తోంది. ఈ ఛార్జీలను తప్పించుకోవాలంటే ఆయా సంస్థల అధికారిక వెబ్ సైట్లు లేదా ఇంటర్ ఫేస్‌ల ద్వారా చెల్లింపులు చేస్తే వినియోగదారులు తప్పించుకునే ఛాన్సుంది. ఉదాహరణకు ఎయిర్‌టెల్ లేదా జియో వంటి రీఛార్జ్ కోసం యూజర్లు ఆయా కంపెనీల యాప్స్ నుంచి చెల్లింపులు చేసుకుంటే ఇతర ఛార్జీలు పడకుండా ఉంటాయి.

## బిట్‌కాయిన్‌కు పోటీగా Pi కాయిన్..

**విడుదలకు ముందే సెన్సేషన్.. అసలేంటీ కాయిన్..**



బిట్‌కాయిన్‌కు పోటీగా పై కాయిన్ స్టాక్ మార్కెట్లో అడుగుపెట్టబోతోంది. స్పాట్ ట్రేడింగ్ పెయిర్ లిస్టింగ్ వార్త వెలువడిన వెంటనే కాయిన్ ధర అమాంతం 106%కి పెరిగింది. అసలేంటి కాయిన్.. దీని ధర, లాంచింగ్, తదితర పూర్తి వివరాలు..అందరూ చాన్నాళ్లుగా ఆసక్తిగా ఎదురుచూస్తున్న నెట్‌వర్క్ ఈ రోజు (గురువారం ఫిబ్రవరి 20, 2025న) ప్రారంభం కాబోతోంది. క్లోజ్, టెస్టింగ్ దశ పూర్తి చేసుకుని ఇవాళ సాయంత్రం ఓపెన్ మెయిన్‌నెట్ లాంచ్ చేయబోతోంది. Pi ఓపెన్ నెట్‌వర్క్ త్వరలోనే బ్లాక్ చెయిన్, ఇతర నెట్‌వర్క్‌లలో అందుబాటులోకి వచ్చే అవకాశముంది. Pi కాయిన్ రాక క్రిప్టోకరెన్సీ రంగంలో పెను మార్పులు తీసుకువస్తుందని మార్కెట్ నిపుణులు భావిస్తున్నారు. ఇంతకీ, కాయిన్ ప్రత్యేకత ఏంటి.. ఎలా కొనుగోలు చేయాలి.. ఉపయోగాలు.. తదితర పూర్తి వివరాలు మీకోసం..నెట్‌వర్క్ ఒక ప్రత్యేకమైన క్రిప్టోకరెన్సీ ప్లాట్‌ఫాం. మొబైల్స్ ద్వారా వినియోగదారులు ఈ నెట్‌వర్క్‌కి సులభంగా కనెక్ట్ అయ్యి కాయిన్స్ మైనింగ్, సెండింగ్ చేయవచ్చు. బ్లాక్‌చెయిన్‌లోని వివిధ వివిధ యాప్‌లకు కూడా ఈ నెట్‌వర్క్ మద్దతు ఇస్తుంది.

# చరిత్ర సృష్టించిన మహమ్మద్ షమీ..

## జహీర్ ఖాన్ రికార్డ్ బద్దలు!



టీమిండియా స్టార్ పేసర్ మహమ్మద్ షమీ చరిత్ర సృష్టించాడు. ఐసీసీ పరిమిత ఓవర్ల టోర్నీల్లో అత్యధిక వికెట్లు తీసిన తొలి బౌలర్‌గా నిలిచాడు. అంతేకాకుండా వన్డేల్లో అత్యంత వేగంగా 200 వికెట్ల మైలురాయి అందుకున్న రెండో బౌలర్‌గా నిలిచాడు. బంతులపరంగా ఈ ఫీట్ సాధించిన తొలి బౌలర్‌గా చరిత్రకెక్కాడు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో భాగంగా బంగ్లాదేశ్‌తో దుబాయ్ వేదికగా గురువారం జరిగిన మ్యాచ్‌లో ఈ ఫీట్ సాధించాడు.ఈ మ్యాచ్‌లో జాకెర్ అలీని క్యాచ్ ఔట్ చేయడం ద్వారా మహమ్మద్ షమీ 200 వికెట్ల మైలురాయిని అందుకున్నాడు. 104 వన్డేల్లో మహమ్మద్ షమీ 200 వికెట్లను తీయగా.. మిచెల్ స్టార్క్ 102 మ్యాచ్‌ల్లో ఈ ఫీట్ సాధించి ఈ జాబితాలో అగ్రస్థానంలో ఉన్నాడు. ట్రెంట్ బౌల్ట్(107 మ్యాచ్‌లు), బ్రెట్‌లీ(112), అలన్ డోనాల్డ్(117) తర్వాతి స్థానాల్లో కొనసాగుతున్నారు. బంతుల పరంగా మాత్రం మహమ్మద్ షమీనే అత్యంత వేగంగా ఈ ఫీట్ సాధించాడు.అతను 5126 బంతులు వేసి 200 వికెట్లు తీయగా.. మిచెల్ స్టార్క్ 5240 బాల్స్‌లో ఈ ఫీట్ సాధించాడు. సక్లెయిన్ ముష్తాక్(5451), బ్రెట్ లీ(5640), ట్రెంట్ బౌల్ట్(5783), వకార్ యూనిస్(5883) తర్వాతి స్థానాల్లో కొనసాగుతున్నారు. ఐసీసీ వైట్‌బాల్ టోర్నీల్లో మహమ్మద్ షమీ 72 వికెట్లతో టాప్ ఇండియన్ బౌలర్‌గా నిలిచాడు. ఈ క్రమంలో అతను జహీర్ ఖాన్ రికార్డ్‌ను అధిగమించాడు. 18 వన్డే ప్రపంచకప్ మ్యాచ్‌ల్లో 55 వికెట్లు తీసిన షమీ.. 14 టీ20 ప్రపంచకప్ మ్యాచ్‌ల్లో 14 వికెట్లు పడగొట్టాడు. తొలిసారి ఛాంపియన్స్ ట్రోఫీ ఆడుతున్న షమీ 3 వికెట్లు తీసి మొత్తం 33 మ్యాచ్‌ల్లోనే ఈ ఘనతను అందుకున్నాడు. జహీర్ ఖాన్ 44 ఐసీసీ టోర్నీ మ్యాచ్‌ల్లో 71 వికెట్లు తీసాడు. జస్‌ప్రీత్ బుమ్రా(68 వికెట్లు), రవీంద్ర జడేజా(65), రవిచంద్రన్ అశ్విన్(59) తర్వాతి స్థానాల్లో కొనసాగుతున్నారు.

## భారత్?తో మ్యాచ్?కు ఫకర్ జమాన్? దూరం!?




23న జరగనున్న భారత్?, పాకిస్థాన్ మ్యాచ్? ఛాంపియన్స్? ట్రోఫీని ఓటమితో ప్రారంభించిన ఆతిథ్య పాకిస్థాన్?కు ఎదురుదెబ్బ తగిలింది. ఆ జట్టు స్టార్ బ్యాటర్ గాయంతో రెండో మ్యాచ్?కు దూరమయ్యాడు. న్యూజిలాండ్?తో మ్యాచ్?లో ఫీల్డింగ్ చేస్తుండగా ఫకర్ జమాన్ గాయపడ్డాడు. దీంతో అతడు ఫిబ్రవరి 23న భారత్?తో జరగనున్న మ్యాచ్?కు దూరమయ్యాడు. అతడి స్థానంలో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఇమామ్ ఉల్ హక్ పేరును ప్రకటించింది. అయితే ఫకర్ జమాన్ తదుపరి ఒక్క మ్యాచ్?కేనా లేదా టోర్నీ మొత్తానికి దూరం కానున్నాడా అన్న దానిపై క్లారిటీ లేదు. అతడి తదుపరి మెడికల్ రిపోర్టులు వచ్చిన తర్వాతే దీనిపై స్పష్టత వచ్చే ఛాన్స్ ఉంది. బుధవారం మ్యాచ్?లో కివీస్ బ్యాటర్ బాదిన బౌండరీని ఆపేందుకు 30యార్డ్ సర్కిల్?లో ఫీల్డింగ్? చేస్తున్న ఫకర్ జమాన్ తీవ్రంగా ప్రయత్నించాడు. బంతి బౌండరీ లైన్ దాటకుండా ఆపగలిగాడు. ఈ క్రమంలోనే గాయపడ్డాడు. దీంతో ఫీల్డ్?లోకి వచ్చిన మెడికల్ టీమ్ జమాన్?కు చికిత్స అందించింది. నొప్పి ఎక్కువగా ఉండడం వల్ల జమాన్ మైదానం వీడాడు. ఇక ఛేజింగ్?లో ఓపెనింగ్?కు దిగాల్సిన జమాన్, నాలుగో స్థానంలో బ్యాటింగ్?కు వచ్చాడు. క్రీజులో ఉన్నంతసేపు అసౌకర్యంగానే కనిపించాడు. 41 బంతులు ఆడిన జమాన్ కేవలం 24 పరుగులే చేయగలిగాడు

.ఇక మ్యాచ్ విషయానికొస్తే, స్వదేశంలో జరుగుతున్న ప్రతిష్ఠాత్మక టోర్నీని పాక్ ఓటమితో ప్రారంభించింది. బుధవారం కివీస్?తో జరిగిన మ్యాచ్?లో 60 పరుగుల తేడాతో ఓడింది. 321 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో పాక్ 47.2 ఓవర్లలో 260 స్కోర్?కు ఆలౌట్ అయ్యింది. కుష్?దీల్ షా (69 పరుగులు, 49 బంతుల్లో), బాబార్ అజామ్ (64 పరుగులు, 90 బంతుల్లో) హాఫ్ సెంచరీలు సాధించగా, సల్మాన్ అఘ (42 పరుగులు) ఆకట్టుకున్నాడు. కివీస్ బౌలర్లలో శాంట్నర్, ఓ రూర్కీ చెరో 3, హెన్రీ 2, బ్రెస్?వెల్, స్మిత్ తలో 1 దక్కించుకున్నారు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన కివీస్ 320-5 పరుగుల చేసింది.

## అప్పటికీ ఇప్పటికీ ఆట గురించి తపిస్తూనే ఉన్నాను

**కెరీర్, భవిష్యత్తు గురించి ధోనీ ఆసక్తికర వ్యాఖ్యలు**

అంతర్జాతీయ, భారత క్రికెట్?లో విజయవంతమైన కెప్టెన్లు చాలా మంది ఉన్నారు. కానీ అందరికంటే సక్సెస్?ఫుల్ కెప్టెన్ అంటే అందరికీ ముందుగా గుర్తొచ్చేది ఎంఎస్ ధోనీ. ఆఖరి ఓవర్లలో ఫినిషింగ్ నాక్?లు ఆడటమే కాదు, కెప్టెన్?గా జట్టుకు విజయాలను అందించడంలోనూ ఈయన దిట్టే. తన కెప్టెన్సీలోనే టీమ్?ఇండియా మూడు ఐసీసీ టైటిళ్లను గెలుచుకుంది. 2007లో టీ20 ప్రపంచకప్, 2011లో వన్డే ప్రపంచకప్, 2013లో ఛాంపియన్స్ ట్రోఫీని మిస్టర్ కూల్ సారథ్యంలోనే భారత్ ముద్దాడింది.ఆరేళ్ల క్రితం ధోనీ అంతరాతీయ క్రికెట్?కు వీడ్కోలు పలికాడు. ప్రస్తుతం ఐపీఎల్?లో చెన్నై తరఫున ఆడుతున్నాడు. తాజాగా ఒక యాప్ లాంఛ్ కార్యక్రమంలో పాల్గొన్న ధోనీ తన కెరీర్, భవిష్యత్తు గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఆట నుంచి దూరమై ఆరేళ్లు గడిచినప్పటికీ, తాను ఇంకా ఆటను ఆస్వాదిస్తున్నానని తెలిపాడు. స్కూల్ రోజుల్లో ఎలాగైతే ఆటను ఎంజాయ్ చేశానో, ప్రస్తుతం కూడా అలాగే గేమ్?ను ఆస్వాదిస్తున్నట్లు పేర్కొన్నాడు. "నా చిన్నప్పుడు మధ్యాహ్నం 4గంటలకు స్పోర్ట్స్ బ్రేక్ ఉండేది. అప్పుడు మేము క్రికెట్ ఆడటానికి వెళ్లేవాళ్లం. కానీ వాతావరణం అనుకూలించకపోతే ఫుట్ బాల్ ఆడేవాళ్లం. చిన్నప్పుడు ఆట కోసం ఎంత తపించేవాడినో, ఇప్పుడు కూడా అంతే ఇంటెన్సిటీ ఉంది. " అని ఎంఎస్ ధోనీ వ్యాఖ్యానించాడు. దేశం తరఫున ప్రాతినిధ్యం వహిస్తున్నప్పుడు యంగ్ ప్లేయర్స్ ఫోకస్ సరిగ్గా ఉండాలని టీమ్ ఇండియా మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ అభిప్రాయపడ్డారు. తమ ప్రాధాన్యత ఏదో గుర్తించాలని యంగ్ ప్లేయర్స్‌కు సూచించాడు. "నేను క్రికెట్ పై పూర్తిగా ఫోకస్ పెట్టాను. నాకు మరేదీ ముఖ్యం కాదు. ఒక ఆటగాడిగా నాకు భారత జట్టు తరపున మంచి ప్రదర్శన ఇవ్వాలనే ఉండేది. ఎందుకంటే దేశం తరపున ఆడే అవకాశం అందరికీ రాదు.



దేశం తరపున ప్రాతినిధ్యం వహిస్తున్నప్పుడు, ఎంతో ఒత్తిడి ఉంటుంది. ప్రతి మ్యాచ్ లోనూ నానుంచి బెస్ట్ ఇచ్చేందుకు ప్రయత్నించాను." అని ధోనీ తెలిపాడు.

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
శుక్రవారం 21
ఫిబ్రవరి 2025

# పింక్ సినిమా సమయంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నా



పింక్' చిత్రంలో ఫాలక్ అలీ పాత్రలో నటించి ప్రేక్షకులకు చేరువయ్యారు నటి కీర్తి కుల్హారి. ఆ సినిమా సమయంలో తాను ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నానని నేషనల్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు. షూటింగ్, ప్రమోషన్స్‌లో ఎవరూ తనకు సరైన విలువ ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అమితాబ్ బచ్చన్ తర్వాత ఆ సినిమాలో విశేషమైన ఆదరణను సొంతం చేసుకున్న వ్యక్తి తాప్సీ మాత్రమేనని అన్నారు. " ఇండస్ట్రీలో చిన్నా, పెద్దా తేడాలు ఉండవని నటీనటులందరినీ ఒకేలా చూస్తారనే అభిప్రాయం నాది. గతంలో నేను వర్క్ చేసిన సినిమాల్లో అలాంటి బేధాభిప్రాయాలు ఎక్కడా చూడలేదు. ఆ సినిమా సెట్స్‌లో అందరూ కలసికట్టుగా ఉండేవాళ్లం. 'పింక్' చిత్రం చిత్రీకరణ సమయంలో నేను ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నా. ఇండస్ట్రీలో పరిస్థితులు ఎలా ఉంటాయో అప్పుడే అర్థం చేసుకున్నా. సినిమా ట్రైలర్ విడుదలైనప్పుడు చూసి ఎంతో బాధపడ్డా. ఎందుకంటే, అందులో మొత్తం సీన్స్ అమితాబ్, తాప్సీవే ఉన్నాయి. సినిమా కోసం నేను ఎంతలా వర్క్ చేశానో తెలుసని నాకు నేను సర్దిచెప్పుకున్నా.


# దాదాపు పూర్తయిన వార్-2 షూటింగ్

## ఆగస్టు 25న ప్రేక్షకుల ముందుకు..




బాలీవుడ్ కథానాయకుడు హృతిక్ రోషన్ , టాలీవుడ్ స్టార్ హీరో ఎన్టీఆర్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'వార్ 2'. అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో రానున్న ఈ స్పై థ్రిల్లర్ ఇది. ఈ చిత్రానికి రైటర్ గా పని చేస్తున్న అబ్బాస్ ఓ అప్‌డేట్ ఇచ్చారు. "వార్ 2' షూటింగ్ దాదాపు పూర్తయింది. ఆగస్టు 25న విడుదలయ్యే అవకాశం ఉంది. ఆరోజు హృతిక్ రోషన్, ఎన్టీఆర్‌లను థియేటర్‌లో కలుద్దాం. 'వార్ 2'లో డైలాగులన్నీ నేనే రాశాను. అందరికి నచ్చేలా ఉంటాయి. షారుక్‌ఖాన్, సిద్ధార్థ్ ఆనంద్‌ల కాంబోలో ఓ సినిమా ప్రారంభం కానుంది. 'పఠాన్ 2' కూడా సిద్ధమవుతోంది. ఈ రెండు సినిమాలకు రచయితగా వర్క్ చేస్తున్నాను. " అని తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో అబ్బాస్ తెలిపారు. హృతిక్ రోషన్, టైగర్ ష్రాఫ్ హీరోలుగా తెరకెక్కిన చిత్రం 'వార్'. ఈ స్పై థ్రిల్లర్ సూపర్‌హిట్ కావడంతోపాటు భారీ వసూళ్లు రాబట్టింది. సినిమాపై అంచనాలు ఉండటంతో దీనికి సీక్వెల్‌గా 'వార్2' తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాలో ఎన్టీఆర్ రా ఏజెంట్‌గా నటించనున్నట్లు తెలుస్తోంది. గతంలో సల్మాన్ ఖాన్, హృతిక్ రోషన్, షారుక్‌ఖాన్‌లు ఏజెంట్ పాత్రల్లో నటించి మంచి విజయాన్ని అందుకున్నారు. వీటన్నింటికంటే భిన్నంగా ఎన్టీఆర్ పాత్ర ఉంటుందని వార్తలు వస్తున్నాయి. ఇటీవల ఎన్టీఆర్ ఓ షెడ్యూల్ చేసి వచ్చారు. ఈ సినిమా పూర్తయిన తర్వాత తారక్ ప్రశాంత్ నీల్ చిత్రం షూటింగ్‌లో పాల్గొనున్నారు.

# మూడు రోజులు ఎవరితోనూ నో కంటాక్ట్ సమంత



సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే సమంత.. తనకు సంబంధించిన ప్రతి విషయాన్ని ఇన్‌స్టా వేదికగా అభిమానులతో పంచుకుంటుంటారు. తాజాగా సామ్ పెట్టిన పోస్ట్ వైరల్‌గా మారింది. సోషల్ మీడియా రాజ్యమేలుతున్న రోజుల్లో, ప్రతి ఐదు నిమిషాల్లో రెండు నిమిషాలు ఫోన్‌కే కేటాయిస్తున్న సమయంలో మూడు రోజులపాటు ఫోన్‌కు దూరంగా ఉన్నట్లు ఆమె చెప్పారు. ఆ అనుభవాన్ని ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేశారు. "మూడు రోజులు సైలెంట్‌గా ఉన్నాను. ఫోన్ లేదు. ఎవరితో కమ్యూనికేషన్ లేదు. నాతో నేను మాత్రమే ఉన్నాను. మనతో మనం ఒంటరిగా ఉండడం కష్టమైన విషయాల్లో ఒకటి. అతి భయంకరమైనది. కానీ, ఇలా మౌనంగా ఉండడాన్ని నేను ఇష్టపడతాను. మిలియన్ సార్లు ఇలా ఒంటరిగా గడపమని చెప్పినా ఉంటాను. మీరు కూడా ఇలా ఉండటానికి ప్రయత్నించండి" అంటూ సూచనలిచ్చారు. ఇన్‌స్టా స్టోరీలో షేర్ చేసిన ఈ విషయం నెట్టింట వైరల్ అవుతోంది. జీవితంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్న సమంత ప్రస్తుతం ఆరోగ్యంపై పూర్తి శ్రద్ధ పెట్టినట్లు ఈ పోస్ట్ ద్వారా తెలుస్తోంది. ఇక సమంత సినిమాల విషయానికొస్తే.. ప్రస్తుతం ఆమె దృష్టి కథానాయికగా ప్రాధాన్యం ఉన్న చిత్రాలపై ఉంది. మరోవైపు ఓటీటీ వేదికగా భిన్నమైన కథలతో సత్తా చాటుతున్నారు. వరుణ్ ధావన్‌తో ఆమె నటించిన 'సిటడెల్ : హనీ బన్నీ' ప్రేక్షకులను అలరించింది. అయితే గోల్డెన్ గ్లోబ్ అవార్డుకు నామినేట్ కాగా అడుగు దూరంలో అవార్డ్ మిస్ అయింది. తాజాగా ఈ వెబ్‌సిరీస్‌కు ఐకానిక్ గోల్డ్ అవార్డ్ లభించింది.

# అల్లుఅర్జున్‌కు మరో ఘనత

## ఏకంగా హాలీవుడ్ కవర్ పేజీలో బన్నీ ఫొటో




ఐకాన్‌స్టార్ అల్లు అర్జున 'పుష్ప' చిత్రంతో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు. సుకుమార్ దర్శకత్వం మాస్ మసాలా యాక్షన్ ఎంటర్‌టైనర్‌కు హాలీవుడ్‌ను సైతం ఆకర్షించింది. తెలుగు సినిమాకు ఉత్తమ నటుడిగా నేషనల్ అవార్డు తీసుకొచ్చిన బన్నీ ఇప్పుడు మరో ఘనతను తన సొంతం చేసుకున్నారు. ప్రముఖ సినిమా మ్యాగజైన్ 'ది హాలీవుడ్ రిపోర్టర్' ఇప్పుడు 'ది హాలీవుడ్ రిపోర్టర్ ఇండియా' పేరుతో భారత్‌లోనూ అడుగుపెట్టేసింది. ఈ మ్యాగజైన్ తొలి సంచిక అల్లు అర్జున్ ఫొటోతో రానుంది. తాజాగా ఈ కవర్ పేజ్ ఫొటో షూట్‌ను నిర్వహించారు. ఆ బీటీఎస్ ప్రోమో వీడియోను తాజాగా షేర్ చేశారు. అందులో అల్లు అర్జున్ పంచుకున్న కొన్ని విషయాలను చూపించారు. 'సినిమాకు హద్దులు లేవని నిరూపించిన స్టార్ అల్లు అర్జున్: ది రూల్" పేరుతో ది హాలీవుడ్ రిపోర్టర్ ఇండియాలో ఇంటర్వ్యూ రానుంది. ఇందులో అల్లు అర్జున్ ఇప్పటివరకు సాధించిన విజయాలను వివరించనున్నారు. 'పుష్ప 2' విజయంపై ఆసక్తికర వివరాలు పంచుకున్నట్లు తెలుస్తోంది. అల్లు అర్జున్ చెప్పిన కొన్ని విషయాలు.."ఇండియన్ బాక్సాఫీస్ వద్ద నటుడిగా గుర్తింపు తెచ్చుకున్నాను. నా జీవితంలో లభించిన అతిపెద్ద అవకాశం ఇదే అని భావిస్తున్నా. బలం, ఆత్మవిశ్వాసం అనేవి మనసులో ఉంటాయి. వాటిని ఎవరూ తీసేయలేరు. ప్రతి మనిషికి కొన్ని లక్షణాలు పుట్టుకతో వస్తాయి. ఇది అలాంటిదే. విజయం తర్వాత కూడా వినయంగా ఉండటం చాలా ముఖ్యం. జీవితంలో సక్సెస్ అయిన తర్వాత కూడా ఎలాంటి గర్వం లేని చాలా మందిని నేను చూశా. అది వారి వ్యక్తిత్వం మీద ఆధారపడి ఉంటుంది. ఇకపోతే నేను 100 శాతం సామాన్యుడిని. సినిమా చూస్తున్నప్పుడు కూడా ఇదే భావనతో ఉంటాను. అలాగే విరామ సమయంలో కేవలం విశ్రాంతి మాత్రమే తీసుకుంటాను. ఏమీ చేయకుండా ఉండటమే నాకిష్టం. కనీసం పుస్తకం కూడా చదవను" అని ఆ ఇంటర్వ్యూలో అల్లు అర్జున్ వివరించారు.

# ఛావాను రిజెక్టు చేసిన మహేష్‌బాబు





బాలీవుడ్ నటుడు విక్కీ కౌశల్ ప్రధాన పాత్రలో వచ్చిన తాజా చిత్రం ఛావా. రష్మిక మందన్నా హీరోయిన్‌గా నటించగా.. లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహించాడు. ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం సూపర్ హిట్ టాక్‌తో దూసుకెళుతుంది. ఇప్పటికే రూ.150 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టిన ఈ చిత్రం రూ.200 కోట్ల దిశగా దూసుకెళుతుంది. అయితే ఈ సినిమా కథ మొదట సూపర్ స్టార్ మహేశ్ బాబు దగ్గరికి వచ్చినట్లు తెలుస్తుంది. ఈ మూవీ దర్శకుడు లక్ష్మణ్ ఉటేకర్ శంభాజీ పాత్ర కోసం మొదట మహేశ్ బాబు సంప్రదించినట్లు తెలుస్తుంది. అయితే ఈ ప్రాజెక్ట్ నచ్చని మహేశ్ రిజెక్ట్ చేశాడు. దీంతో చాలా రోజుల తర్వాత మళ్లీ ఇదే కథతో విక్కీ కౌశల్ దగ్గరికి వెళ్లగా విక్కీ ఒకే చెప్పినట్లు తెలుస్తుంది. అయితే మహేశ్‌కి ఇలా సూపర్ హిట్ అయిన సినిమాలు రిజెక్ట్ చేయడం కొత్తేమి కాదు. ఇంతకు ముందు కూడా మురుగదాస్ దర్శకత్వంలో వచ్చిన గజిని సినిమాను, అల్లు అర్జున్ నటించిన పుష్ప సినిమాను రానా నటించిన లీడర్, రణబీర్ కపూర్ హీరోగా వచ్చిన యానిమల్, ప్రభాస్ వర్షం, రవితేజ ఇడియట్, విజయ్ దళపతి నన్బన్, నాగ చైతన్య ఏ మాయ చేసావే, పూరీ జనగణమన (ప్రాజెక్ట్ స్టార్ట్ కాలేదు) తదితర సినిమాలను మహేశ్ రిజెక్ట్ చేశాడు.

Printed Published and owned by Polagoni Rajesh ,Printed at Smilys Online, Ranga Reddy (Dist), Telangana 501510.at H.No 4-136/12,Journalist colony, Turkayamjal,Ranga Reddy District, Telangana-501510 Editor: Polagoni Rajesh,www.saisuryaa. com.mail :saisuryaadaily@gmail.com